# సూర్య

www.suryaa.com
బుధవారం , 24 ఏప్రిల్ 2024

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం


## భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు



# భయం గుప్పెట్లో దండకారణ్యం

- వరుస ఎన్కౌంటర్లతో దద్దరిల్లుతున్న అడవి
- భారీ మూల్యం చెల్లించుకుంటున్న మావోయిస్టు పార్టీ
- లొంగుబాట పడుతున్న 'కేడర్'
- ఆందోళనలో ఆదివాసీలు

2 లో..





**చర్ల, సూర్య(మేజర్ న్యూస్)-** ఆకురాలే కాలంలో మావోయిస్టులు అపాయంలో పడుతున్నారా...?? అజాగ్రత్తే వారి కొంపముంచుతోందా..??? సానుభూతిపరులు ఇన్ ఫార్మర్లుగా మారి పార్టీకి ద్రోహం చేస్తున్నారా? ఈ మధ్యకాలంలో జరుగుతున్న ఎన్కౌంటర్లలో మావోయిస్టు పార్టీ భారీగా సభ్యులను కోల్పోవడమే ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానంగా చెప్పవచ్చు. పార్లమెంట్ ఎన్నికలవేళ తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ప్రభావిత ప్రాంతాల్లో కూనంనేని విస్తృత పర్యటన

- పునరుద్ధరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి.
-ఇండ్లు కోల్పోయిన పేదలకు పరిహారంతోపాటు పక్కా గృహాలు మంజూరు చేయాలి
- పంట నష్టంపై సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

2 లో..



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణం పరిధిలోని వర్ష ప్రాభావిత ప్రాంతాల్లో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు రెండో రోజైన మంగళవారం విస్తృతంగా పర్యటించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



2 లో..



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు , పినపాక మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పార్లమెంటు ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మంగళవారం తనిఖీ చేశారు.

## భగవన్నామ స్మరణతో
# మారుమోగిన పురవీధులు

-వైభవంగా శోభాయాత్ర
-అలరించిన కళారూపాలు
-అన్ని దేవాలయాలలోని ఉత్సవమూర్తులతో ఊరేగింపు

2 లో..



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) -** ఒక్కో గ్రామంలో ఒక్కొక్క దేవుడి ఆలయం ఉంటుంది. ఆలయంలో ఏదైనా ఉత్సవం జరిగితే కేవలం ఆ గ్రామానికి మాత్రమే పరిమితమవుతుంది. ఇందుకు భిన్నంగా ఒకే మండలంలోని వివిధ గ్రామాలలోని దేవాలయాలను సమన్వయం చేసి దేవతల ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహిస్తే భక్తుల కనులకు పండగే అవుతుంది. ఈ పండగ చర్ల మండలంలో మంగళవారం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాండురంగాపురం ఎంపియుపిఎస్ లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ మంచినీటి కోసం నిర్మిస్తున్న సంపును పాఠశాలకు దూరంగా కాకుండా దగ్గరగా నిర్మించాలని, పాఠశాలలో పనులన్నీ వారంలో రోజుల్లోగా పూర్తిచేయాలని ఏ ఏ పీ ఎస్ చైర్మన్, మండల అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు కేవలం 38 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని రాబోయే విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేరేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, అనంతరం పాండురంగాపురంలో మహిళలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది మహిళలు అక్కడ 10 ఇళ్లకు నెలరోజులుగా నీళ్లు రావడంలేదని కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీ రెండు రోజుల్లో పైప్ లైన్ వేసి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ సుందరయ్య నగర్ గొత్తి కోయల ఆవాసములను సందర్శించి తాగునీటి సదుపాయాలు పాఠశాల వసతులు,వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుందరయ్య నగర్ అంగన్వాడి పాఠశాల లో టీచర్ పోస్ట్ కాళీ ఉన్నదని గుర్తించిన జిల్లా కలెక్టర్ మూడు రోజుల్లో డిప్యూటేషన్ పై వేరొక టీచర్ ను నియమించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్ గ్రామస్తులు వారి ఆవాసము నుండి అకినేపల్లి మల్లారం వరకు రోడ్డు కావాలని కలెక్టర్ ను అడగగా ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి నూతన పనులు చేపట్టకూడదని కాబట్టి ఎన్నికల పూర్తి అయిన అనంతరం రోడ్డు నిర్మాణం చేపడతామని కలెక్టర్ తెలిపారు.జడ్పీహెచ్ఎస్ జానంపేటలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మరియు ఎన్నికలు నిర్వహించే బడే రూములను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించబడే రూములో నందు ఏవైనా చిన్న చిన్న రిపేర్లు ఉన్నచో వెంటనే పూర్తి చేసి ప్రతి రూమ్ లో నాలుగు లైట్లు నాలుగు ఫ్యాన్లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పనులన్నీ వారం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు మండలంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పీహెచ్ఎస్ మణుగూరు నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు మరియు పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి, ఒకే ఆవరణంలో స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్లు ఉన్నందున తగిన విధంగా భారీ కేడింగ్ చేయవలసిందిగా తాసిల్దార్ సూర్యనారాయణ ఆదేశించారు. తాగునీటి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, మిషన్ భగీరథ నలిని, పినపాక తాసిల్దార్ టి సూర్యనారాయణ, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, ఎంఈఓ లు, ఏపిఎం లు, ఏపీవోలు, ఈసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భయం గుప్పెట్లో దండకారణ్యం



ఎన్ కౌంటర్ దాడులతో రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. జరుగుతున్న వరుస ఎన్ కౌంటర్ లలో మావోయిస్టు పార్టీ క్యాడర్ తో పాటు ముఖ్య లీడర్లను కూడా కోల్పోతుంది. గత రెండు నెలలుగా జరుగుతున్న వరుస ఎన్ కౌంటర్ లలో సుమారు 80 మంది వరకు మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలను ఎదుర్కోవడానికి మావోయిస్టు పార్టీ అడవుల్లో చెట్లను నరకడం, పలు ప్రాంతాల్లో సిఆర్పిఎఫ్ క్యాంపులపై దాడి చేయడం వంటి పనులు చేసినా భద్రత బలగాలపై ఆ ఎఫెక్ట్ అంతత మాత్రం గానే ఉంది. మావోయిస్టుల ఏరివేతకు భద్రతా బలగాలు రెట్టింపు ఉత్సాహంతో అడవులను జల్లెడ పడుతున్నాయి. సాధారణంగా ఆకురాలే కాలం అడవిలో అన్నలకు కలిసి రాదు. చెట్ల ఆకులు రాలిపోయి బయలు అవడంతో తలదాచుకోవడానికి సాధ్యపడదు. ఈ కారణంగానే ఆకురాలే కాలంలో ఎన్ కౌంటర్ లలో మావోయిస్టులు మృతి చెందడం లేదా పట్టుబడటం జరుగుతుంది. నమ్మకమైన ఇన్ ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మావోయిస్టులపై పై చేయి సాధిస్తున్నారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్ కౌంటర్ లలో మావోయిస్టు పార్టీ భారీ మూల్యం చెల్లించింది. కేడర్ తో పాటు ముఖ్యమైన లీడర్లను కూడా కోల్పోయింది. వరుస ఎన్ కౌంటర్ లతో భారీగా నష్టం చవిచూస్తున్న వేళ దళ సభ్యులు, మిలీషియా సభ్యులు లొంగుబాట పడుతున్నారు. పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న భద్రత బలగాలు మావోయిస్టు పార్టీకి సంబంధించిన కొరియర్ వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపడుతున్నాయి. ఇందుకు నిదర్శనం ఈ మధ్యకాలంలో పేలుడు పదార్థాలు దైనందిన సామాగ్రి చేరవేయడానికి వెళుతూ పలువురు పట్టుబడటమే. ఒకపక్క చత్తీస్గడ్ రాష్ట్రంలో లోన్ వరాటు, మరొక పక్క తెలంగాణ రాష్ట్రంలో ఆపరేషన్ చేయూత కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీ సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. జరుగుతున్న నష్టాన్ని పూడ్చడానికి మావోయిస్టు పార్టీకి రిక్రూట్ మెంట్ శరణ్యం. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రిక్రూట్ మెంట్ సాధ్యమయ్యే పరిస్థితి లేదని సమాచారం.

**-క్షణక్షణం భయం భయంగా ఆదివాసీలు**

రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో నెలకొన్న ఈ యుద్ధ వాతావరణం అక్కడి అటవీ గ్రామాల ప్రజలను భయభ్రాంతులను చేస్తుంది. తమ గ్రామాలపై ఎప్పుడు ఎవరు దాడి చేస్తారో అని భయంతో వణికిపోతున్నారు. పశువులను మేపడానికి అడవికి వెళ్దామంటే పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన మందు పాతరలకు ఎక్కడ బలవుతామో అని భయం, ఇళ్లలో ఉందామంటే మావోయిస్టుల ఏరివేతకు భద్రతా బలగాలు చేసే వైమానిక దాడుల్లో ప్రాణాలు కోల్పోతామేమోనని భయం. అడవి తల్లి ఒడిలో ప్రశాంతంగా జీవనం గడపాల్సిన ఆదివాసీలు మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం వల్ల భయం గుప్పెట్లో బతుకుతున్నారు.

## ప్రభావిత ప్రాంతాల్లో కూనంనేని విస్తృత పర్యటన



గాజులరాజం బస్తి, బూడిదగడ్డ, కూలీలైన్, హనుమాన్ బస్తిల్లో ఈదురుగాలలు, వడగండ్ల వానతో దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించి జరిగిన నష్టాన్ని బాదితులను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపట్టిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. నిర్విరామంగా పనులు కొనసాగించి విద్యుత్ సరఫరాను సత్వరమే పునరుద్దరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలులతో తీవ్ర నష్టం వాటిల్లిందని, పేదల ఇండ్లు, గుడిసెలు నెలమట్టమై నిరాశ్రయులుగా మారారని, వీరికి పునరావాసం కల్పించడంతోపాటు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల మంజూరులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాజులరాజం బస్తిలో ఇంటి రేకు మీదపడి గాయాలపాలైన దేవమ్మను పరామర్శించారు. జిల్లా వ్యాప్తంగా 278 విద్యుత్ స్తంబాలు కూలిపోయాయని, 48 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతున్నాయని అధికారులు ప్రకటించారని, వీటి పునరుద్ధరణ దాదాపుగా పూర్తికావచ్చిందని తెలిపారు. మంగళవారం సాయంత్రంలోపు సాధారణ పరిస్థితులకు తీసుకొచ్చే విధంగా విద్యత్ శాఖ శ్రమించాలని కోరారు. ఈదురుగాలులతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, అదేవిదంగా దాల్వ వరి సాగుచేసిన రైతులకు నష్టంవాటిల్లిందని, ఈ నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ఉన్నారు.

## భగవన్నామ స్మరణతో మారుమోగిన పురవీధులు



ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, సనాతన హిందూ ధర్మాన్ని ఎలుగెత్తి చాటేలా సనాతన దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని అన్ని దేవాలయాల ఉత్సవ విగ్రహాలతో మండల పరిధిలోని తేగడ గ్రామం నుండి మొదలై చర్ల మండల కేంద్రంలోని పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా ఒకే మండలంలోని అన్ని దేవాలయాలను అనుసంధానం చేసుకొని ఆయా ఆలయ కమిటీలను ముందుగానే సమన్వయపరిచి ఒక్కతాటిపై తెచ్చి అత్యంత శోభాయమానంగా పుర వీధులలో భగవాన్నామ స్మరణ చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. చర్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలు, దుర్గామాత, ముత్యాలమ్మ తల్లి ఆలయాలు, శివాలయాలకు చెందిన ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపులో చిన్నారులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా కోలాటం నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమానికి చర్లకు చెందిన శివ్వారపు వీర భోగచారి దంపతులు ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు. శోభాయాత్రలో వీరవెల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి అంజి నేతృత్వంలోని నాదస్వర బృందం, నాయకుల కొత్తూరు గ్రామానికి చెందిన పాలెం సత్యనారాయణ నేతృత్వంలోని అడుగుల భజన, నరసరావుపేట వారి వీరశైవ విన్యాస కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీల బాధ్యులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా శోభాయాత్రను ముందుకు నడిపించారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు తేగడ గ్రామంలో మొదలైన శోభాయాత్ర చర్ల ఆయిల్ బంక్ ఏరియా నుండి ప్రధాన వీధుల గుండా ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం, సోమాలమ్మ ఆలయం నుండి వెనుతిరిగి చర్ల పురవీధులలో అత్యంత శోభాయమానంగా సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్ల సిఐ రాజువర్మ ఆదేశాలతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు

**- ఆలయ మర్యాదలతో నామ అర్చకులు స్వాగతం , ప్రత్యేక పూజలు**

**-నామ అర్చకుల ఆశీర్వచనాలు**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి నామను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవలందించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ . మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్, నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా, కోలా రాజు, ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా కమ్మ సంఘ%శీ% ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

**-పెద్దమ్మ తల్లి ఆలయంలో ..**

అనంతరం పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి, అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి, వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి, దీవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హోటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి, వారితో మాట్లాడారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను త్వరిగతిన అమలు చేయాలి.

-వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి.

-రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలి.

-రైతు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర కల్పించాలి

-రైతు సంఘం (ఏఐకేఎస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను త్వరిగతిన అమలు చేయాలని రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని దానికి నిదర్శనమే రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని రైతుల విరోచక పోరాట ఫలితంగా వెనక్కి తగ్గినప్పటికీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అందించేందుకు తీవ్రమైన కృషి చేస్తుందని విమర్శించారు. వేదికలపై రైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని కోరారు. రైతుల సమస్యల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సిగ్గుచేటు అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రైతులకు అనేక హామీలను ఇచ్చిన మోడీ వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నాలు కొనసాగిస్తూ వస్తున్నారని ఇప్పుడు ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో కనీసం రైతుల ఊస ఎత్తకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల ముందున్న ఏకైక మార్గం వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దదింపటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర నరేంద్ర, జిల్లా ఆఫీసు బేరర్స్ కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, చిరు మామిడి వెంకటేశ్వరరావు, గూగులోత్ రామచందర్, సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి, కమటం సురేష్, కోటి నాగేశ్వరరావు, రామచందర్, తదితర రైతు సంఘం నాయకులకు పాల్గొన్నారు.ఓ

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

– నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

– అధికారులు వెంటనే నివేదిక సమర్పించాలి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం మూలంగా వరి, మొక్కజొన్న పంటలు దారుణంగా దెబ్బ తినడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయా ప్రాంతాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. వారి వెంట కాలినడకన వెళ్లి నష్టం జరిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం తప్పనిసరిగా నష్టపోయిన రైతులను ఆదుకుంటుందన్నారు. అకాల వర్షానికి నష్టం జరిగిన పంటలను అధికారులు వెంటనే అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని చెప్పారు. ప్రభుత్వం రైతులకు ఎప్పుడూ అండగానే ఉంటుందని భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మండలంలో ఉన్నటువంటి వ్యవసాయ అధికారులు వెంటనే ఆయా పంటలను సందర్శించి సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆజ్ఞాపించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నిన దుండగులను కఠినంగా శిక్షించాలి

–సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పై కొంతమంది దుర్మార్గులు కుట్రపన్ని దాడికి ప్రేరేపించిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, తుమ్మల ముఖ్య అనుచరుడు ఎల్లిన రాఘవరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నికోరారు. మారుమూల గ్రామాలకు సైతం అభివృద్ధికి బాటలు వేసిన తుమ్మలపై దాడి ప్రేరేపించడం అమానుషం అని అన్నారు. ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ప్రజల దీవెనలు శ్రీరామరక్షగా నిలుస్తాయని వెన్నుపోటు పొడవడం పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ దిశలోనే తుమ్మలపై ఎటువంటి అఘాయిత్యానికి పాల్పడిన ఈ ప్రాంత ప్రజలు సింహాలై గర్జిస్తారని హెచ్చరించారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఏఐకేఎంఎస్,ఐ ఎఫ్ టి యు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీలోని ఉపాధిహామీ కూలీలతో క్షేత్రస్థాయిలో ఏర్పాటుచేసిన గ్రూప్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ 750 ల కూలీ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈపథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మూడు మాలు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు జోగ కృష్ణ,బానోతు భీముడు,బానోతులచ్చు, మలిపెద్ది బాయమ్మ,కోరం కృష్ణవేణి,నాళీ కృష్ణవేణి, బానోతు హచ్చి,కోరం రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన పి.డి. విద్యా చందన.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ సమీపంలో మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ అధికారి విద్యాచందన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక అధికారులకు సూచనలు తెలియజేశారు.ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ కలగకుండా టెంట్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చల్లటి త్రాగునీరుతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో సీతారామయ్య, ఎంపీ ఓ ముఖ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదిపరాశక్తి ఆలయ కమిటీ సహకారంతో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ఆదిపరాశక్తి ఆలయ కమిటీ సహకారంతో 500 మంది వృద్ధులు వికలాంగులకు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ ముత్తినేని సుజాత. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిటీ వారు దుస్తుల వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రత్యేకంగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ షరీఫుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.యక్కటి పున్నారెడ్డి, వలబోజు మురళి, మహిళా నాయకురాలు చంద్రకళఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఆస్తుల వివరాల వెల్లడికి కసరత్తును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).



ఇల్లందు మున్సిపల్ ఆస్తుల వివరాలు లెక్కింపుకు ప్రత్యేక కార్యచరణ కు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శ్రీకారం చుట్టారు. ఈ విషయమై మంగళవారం ఒక ప్రకటనలో దమ్మాలపాటి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మున్సిపల్ ఆస్తుల వివరాలు వెల్లడించడమే ప్రధాన లక్ష్యంగా కసరత్తును ప్రారంభించినట్టు ఆయన వెల్లడించారు.ఇల్లందు పట్టణ ప్రజలకు ప్రజలకు ఆస్తుల వివరాలు తెలియజేయడంలో పారదర్శతకతతో పాటు ఐదు సంవత్సరాలలో పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇల్లందు మున్సిపాలిటీ కి ఆస్తులు పెంచిందా తగ్గించిందాఅనే వివరాలు పట్టణ ప్రజలకు తెలుస్తుందనే సదుద్దేశంతో వివరాలు వెల్లడించేందుకు కసరత్తులు మొదలు పెడుతున్నామని దమ్మాలపాటి తెలిపారు.మున్సిపాలిటీకి సంబంధించి ఎన్ని ఎకరాల భూమి ఉన్నది. మున్సిపల్ బౌండరీస్ తో పాటు ఎన్నిబిల్డింగులు , ఎన్నివెహికల్స్ఉన్నాయో తదితర అంశాలతో పూర్తిస్థాయిలో ఆస్తుల వివరాలు సేకరించి ప్రజలకు అతి త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఈ రకంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రతిపాలకవర్గం ఆస్తులు ఆదాయాలు ఖర్చులు వెల్లడిస్తే ప్రజలకు నిబద్ధత పాటు పాలకవర్గం మున్సిపల్ ఆస్తులు పెంచేందుకు ఎంత కృషి చేసిందో తెలుస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పనుల వివరాలు, ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయం ప్రతి ఒక్కటి కూలంకషంగా వెల్లడిస్తామన్నారు. ఈ రకంగా ప్రతి ఒక్క మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ ఆస్తుల వివరాలు, ప్రభుత్వం నుండి ప్రత్యేక వచ్చే నిధులు చేసిన పనులు ప్రతి ఐదు సంవత్సరాల కాలంలో చివరి సంవత్సరంలో వెల్లడిస్తే ప్రతి ఒక్క మున్సిపల్ పౌరుడు కి అర్థమవుతుంది. ఇంతటి ఆలోచన వచ్చి కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయం





## మంత్రి తుమ్మల

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కిన్నెర కళ్యాణమండపం లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త చురుగ్గా పనిచేయాలన్నారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్న పార్టీని భూస్థాపితం చేయాలన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనేనని పేర్కొన్నారు .ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , పొదెం వీరయ్య, మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు ,చందా సంతోష్,బట్టా విజయ్ గాంధీ,ముత్తినేని సుజాత, పోలేబోయిన శ్రీవాణి,సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్..

**-అమలు కానీ హామీలతో ప్రజలు పరేషాన్..**

**-ఈసారి గెలిస్తే రైల్వే లైన్ పూర్తి చేయిస్తా..**

-బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ నామా






దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)- బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ఖమ్మం ఉమ్మడి జిల్లా బీ ఆర్ యస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని కోర్టు సమీపంలో ఉన్న మామిడి తోటలో బి ఆర్ ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలను గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అక్కచెల్లెళ్లను మోసపూరితమైన వాగ్దానాలు చేసి ఘోరంగా మోసగించారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారాన్ని ఇస్తానని ఆడపడుచులకు నమ్మి బలికి అడ్డంగా గొంతు కోశారని దుయ్యబట్టారు. మహాలక్ష్మి పేరిట నెలకు రూ 2500 లు మహిళల ఖాతాలో జమ చేస్తామని వాగ్దానం చేసి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పంట పెట్టుబడికి ఎకరం కు రూ 10వేలు ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎకరాకు రూ 15వేలను రైతులు ఖాతాలలో జమ చేస్తామని చెప్పి రైతులను మోసగించారన్నారు. రైతులను మోసగించిన ఏ ప్రభుత్వం నిలబడలేదన్నారు. ఈ క్రమంలోనే వితంతు ఒంటరి మహిళ మొదలగు పెన్షన్లను రూ 4000 లకు పెంచుతామని చేతకాని హామీలను గుప్పించి ప్రజలకు మొండి చేయి చూపారన్నారు. ఈ దిశలోనే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఆయనను గెలిపించాలని కోరారు. ఈసారి ఎంపీగా గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో రైల్వే పనులను పూర్తి చేసి రైలు కూతను వినిపిస్తానని హామీ ఇచ్చారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ కార్యకర్తలు నాయకులు ఓట్లను అభ్యర్థించాలని ఆయన కోరారు. గతంలో 1లక్ష 35వేల ఓట్ల మెజారిటీతో ఎంపీగా తనను గెలిపించారని మళ్లీ అదే జోష్ తో తనను పార్లమెంటుకు పంపాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రకటించగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభ్యర్థిగా నామా నాగేశ్వరావును బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ వెంటనే ప్రకటించారని కానీ ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించడంలో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం సన్నగిల్లిందని రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారి పోతుందన్నారు.అర్థం లేని ఆరు గ్యారెంటీలను ప్రకటించి కుడితిలో పడ్డ ఎలుకల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు కొట్టుకుంటున్నారని వ్యంగ్యంగా చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి గ్రామంలో 20 మంది నాయకులు ఉన్నారని అధికారులు ఏ నాయకుడు మాట వినాలో అర్థం కాని అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న రోజులలో ప్రజలు కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సెంట్రల్ లైటింగ్ లను మంజూరు చేస్తే ఇంతవరకు వాటి పనులను ప్రారంభించడం చేతకాలేదన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లను కూడా వారి ఖాతాలలో వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, దిశా కమిటీ జిల్లా సభ్యులు గారపాటి సూర్యనారాయణ, ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, నియోజవర్గ నాయకురాలు వగ్గెల పూజ, ఉద్యమ నాయకురాలు తూతా నాగమణి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డ రమేష్, బీ ఆర్ యస్ మండల నాయకులు కోటగిరి పుల్లయ్య బాబు, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, మండల బి ఆర్ ఎస్ నాయకులు జలగం వాసు బాబు, నాయక పోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, మందలపల్లి ఎంపీటీసీ దేవులపల్లి అజయ్ కుమార్, మల్కారం సర్పంచ్ కునుసోతు రూప్ సింగ్, జేమేదార్ బంజర్ మాజీ సర్పంచ్ పాశం సుగుణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల కోసం సొసైటీ ఆధ్వర్యంలో మూడు ఎరువుల కేంద్రాల ఏర్పాటుకు కృషి

**-సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- మండల రైతుల శ్రేయస్సు కోసం మండల పరిధిలోని మల్కారం,పట్వారి గూడెం,నాగుపల్లి గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో అదనంగా మూడు ఎరువుల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు మంగళవారం తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రుణమాఫీ అయిన 11 మంది రైతులకు రూ 5 లక్షల 90 వేల రుణాలు అందించినట్లు తెలిపారు.ఈ దిశలోనే గతంలో రుణాలు తీసుకొని వడ్డీలు చెల్లించిన 446 మంది రైతులకు రూ 1 కోటి 75 లక్షల రుణాలను రెన్యువల్ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా విత్తనాలు ఎరువులు కావలసిన రైతులు మండల కేంద్రంలోని కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా ఆయా ప్రాంతాల రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ఎరువుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో సొసైటీ ఆదాయం పెంచే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

## వైభవంగా అంకమ్మ తల్లి జాతర...

**- అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు..**

**-అత్యంత వైభవంగా గోపయ్య- తిరుపతమ్మ కళ్యాణం..**

**- పెద్ద ఎత్తున మహా అన్నదానం..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని గ్రామదేవత శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈనెల 18 నుండి ప్రారంభమైన తిరునాళ్ల మంగళవారంతో ముగిసింది. చివరి రోజు ప్రబ బండి, అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె, గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులు అమ్మవారికి మొక్కుబడులు నైవేద్యాలు సమర్పించారు. గత ఏడాది తిరునాళ్లకు వచ్చి కోర్కెలు మొక్కుకున్న వారికి అన్ని శుభాలు కలగడంతో ఈ ఏడాది మళ్లీ తిరునాళ్లకు వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అన్నపురెడ్డిపల్లి చుట్టుపక్కల గ్రామాల వారు మూగజీవాలను తీసుకువచ్చి ఆలయం చుట్టూ ప్రదర్శన చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. సోమవారం రాత్రి నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలం ఉన్నది.

**-అత్యంత వైభవంగా గోపయ్య తిరుపతమ్మ కళ్యాణం:-** శ్రీశ్రీ అంకమ్మ తల్లి తిరుణాళ్ల మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని అర్చకులు సాయి శర్మ సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మంత్రోచ్ఛారణతో జరిపిస్తూ భక్తులకు కళ్యాణ ప్రాముఖ్యతను వివరించారు.

**-పెద్ద ఎత్తున మహా అన్నదానం:-** అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తిరునాళ్లకు వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



# మట్టూరి వీరయ్య కి నివాళులు అర్పించిన వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**వైరా. సూర్య మేజర్ న్యూస్:**

వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మట్టూరి వీరయ్య ప్రథమ సంవత్సరీకం సందర్భంగా వారి కుమారుడు మట్టూరి వేంకటేశ్వరరావు వారి మామిడి తోటలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు మట్టూరి వీరయ్య చిత్రపటానికి పూలమాలవేసిమాట్లాడినవైరా శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ వారుపార్టీకి చేసిన సేవల చెప్పివారిని కొనియాడినారు. ఈకార్యక్రమములోజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయ వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్




మంగిలాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలు, ముదుముంతల గంగరాజు, బీడికే రత్నం, పాలకుర్తి నాగేశ్వరరావు, వాడపల్లి రామారావు, కట్ల సంతోష్, ధరావత్ శంకర్, తేజవత్ స్వామి, తోటకూర వీరబాబు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలి - ఎమ్మెల్యే రాగమయి



**కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం**

**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పెనుబల్లి మండలం రంగారావు బంజర్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు నివాసంలో సమావేశమై రానున్న పార్లమెంటు ఎన్నికల కార్యచరణపై చర్చించారు. ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కీ పెనుబల్లి మండలంలో అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కీ భారీ మెజారిటీ సాధించే విధంగా గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీతో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, మేకతొట్టి కాంతయ్య, షేక్ కరిముల్లా, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, రాజబాబు, పిల్లి నవజీవన్, రాజబోయిన కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్, కర్రి కమలాకర్, కావిటి శ్రీను,బల్లి కాసులు, మల్లెల రాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఓటింగ్ జరిగేలా చూడాలి

## గ్రామదీపికలు,వీవో లు ప్రచారంలో పాల్గొంటే చర్యలు.. ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పద్మావతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




పార్లమెంట్ ఎన్నికలలో నూరు శాతం పోలింగ్ జరిగేలా గ్రామ సమాఖ్యలు చూడాలని ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్,(డీపీఎం) పద్మావతి సూచించారు. నేలకొండపల్లి ఐకేపీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సమాఖ్యలు, గ్రామదీపికలతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ మాట్లాడుతూ.... ప్రతీ పంచాయతీ లో ప్రతీ ఒక్క ఓటరు ఓటు వేయించే విధంగా వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. వీవోలు, గ్రామదీపికలు రాజకీయాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొంటే వారి పై చేర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయాలకు దూరంగా ఉండాలని అన్నారు. సభలు,సమావేశాలకు వెళ్లితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయాలకు దూరంగా ఉండాలని అన్నారు. సభలు,సమావేశాలకు వెళ్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సి.విజిల్ యాప్ గురించి తెలుసుకోవాలని అన్నారు. ఓటర్లు లో చైతన్యం తీసుకొచ్చి ఓటు వేయించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం ఎర్రయ్య,ఐకెపి ఎపిఎం అశోక రాణి,సిసి,గ్రామ సమాఖ్యలు,గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ పి ఎస్ 2013 అరియర్స్ వెంటనే చెల్లించాలి

## మధిర ఆర్టీసీ డిపో స్టాఫ్ , వర్కర్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిరసన

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఆర్టీసీ కార్మికుల కు ఆర్ పి ఎస్ 2013 కు సంబంధించి న బాండ్లకు సంబంధించిన 281 కోట్లు అమౌంట్ ను విడుదల చేస్తున్నామని ఫిబ్రవరి 10 న స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ వేదిక నుండి ప్రకటించినప్పటికీ 3 నెలలు గడిచినా కార్మికులకు రావలసిన బాండ్ డబ్బులు చెల్లించక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం మధిర డిపో నందు ఎస్ డబ్ల్యుఎఫ్ కార్యదర్శి వెంకన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోలలో స్టాఫ్ , వర్కర్స్



ఫెడరేషన్ ఆద్వర్యంలో కార్మికులు నిరసన బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేశారు.

# భారతదేశంలో ఉన్న ఫాసిస్టు ప్రమాదాన్ని ఓడించాలి.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

## టేకులగూడెంలో ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 23) మండలంలోని మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి,సీపీఐ(ఎంఎల్ )ఆవిర్భావం సందర్భంగా సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అరుణ పతాకాన్ని ఎగురవేసి,అనంతరం మాట్లాడుతూ.. భారతదేశంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ 55ఏళు నిండుతున్నాయని దాని స్ఫూర్తితో దేశంలో ఉన్న అసమానతలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్లమెంటరీ పంథాను తిరస్కరిస్తూ 1969లో నయారివిజినిజంతో తెగదెంపులు చేసుకొని ఎంఎల్ పార్టీ లెనిన్ జయంతి రోజున ఆవిర్భవించిందన్నారు.పదేండ్ల మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రుణ మాఫీలు ప్రకటిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని,అధిక ధరల భారాన్ని మోపిందన్నారు.నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరొకసారి గెలుపొందడం కోసం మతోన్మాద బీజేపీ పార్టీ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థగా వాడుకుంటుందన్నారు.సిబిఐ,ఈడీ,ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉద్యమకారులు,ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించి అక్రమ అరెస్టులను చేస్తుందన్నారు.ప్రజలపై విప్లవోద్యమంపై దుర్మార్గమైన నిర్బంధాన్ని ప్రయోగించి అణిచివేయాలనుకుంటుందన్నారు.ప్రజల వ్యక్తిగత మత విశ్వాసాలను,భావోద్వేగాలను రెచ్చగొట్టి ఎలాగైనా ఎన్నికల్లో గెలుపొందాలనే కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు.వేల కోట్ల రూపాయలను ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో దోచుకుందన్నారు.పంటలకు గిట్టుబాటు ధర అడిగినందుకు ఢిల్లీలో రైతాంగంపై కాల్పులు జరిపి చంపివేసిందన్నారు.ప్రజా ఉద్యమాలే దేశంలో ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఓడించగలవన్నారు.దేశాన్ని గంప గుత్తాగా కార్పోరేట్లకు తాకట్టు పెట్టిన బిజెపి పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సర్పంచ్ సూర్ణపాక అనసూర్య మండల నాయకులు బిక్కసాని భాస్కర్,గుమ్మడి సరోజినీ కనకరాజు ఎర్రయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం

**ఖమ్మం ,సూర్య బ్యూరో ..**

రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా ఎన్నికలు పారదర్శకంగా పూర్తయ్యేందుకు సమిష్టిగా కృషిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, జిల్లాల సీపీ, ఎస్పీలు నిర్ణయించారు. తెలుగు రాష్ట్రాల సరిహద్దు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వేంకటేశ్, ఎస్పీ మేరి ప్రశాంతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ రోహిత్ రాజ్, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, పివో ఐటిడిఏ సూర్యతేజా,ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ,నిష్క్రమణ మార్గాలలో పోలీసులు, ఆటవీ శాఖ, సజావుగా ఎక్సైజ్ , వాణిజ్యపన్నుల శాఖలతో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24%ఇ%7 నిరంతరం తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికలు సాగేలా చూడాలన్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ప్రధానంగా అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రధాన రహదారులతో పాటు అక్రమ రవాణా చేసే అవకాశం వున్న వివిధ మార్గాలపై నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీ ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించి, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.



## ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయం

**ఖమ్మం ,సూర్య ప్రతినిధి.**





ప్రజాస్వామ్య పతిష్ఠతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటువేసే లా, ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళ వారం నూతన కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కొరకు కల్లూరు మండలం, చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి. సుధాకర్ రావు చేపట్టిన చైతన్య యాత్రను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు ఉన్న ప్రతి పౌరులు తమ ఓటుహక్కు వినియోగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ముఖ్య ప్రణాళికాధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం

**ఖమ్మం ,సూర్య ప్రతినిధి.**




రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా ఎన్నికలు పారదర్శ కంగా పూర్తయ్యేందుకు సమిష్టిగా కృషిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, జిల్లాల సీపీ, ఎస్పీలు నిర్ణయించారు.తెలుగు రాష్ట్రాల సరిహద్దు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సరిహద్దు జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వేంకటేశ్, ఎస్పీ మేరి ప్రశాంతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ రోహిత్ రాజ్, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, పివో ఐటిడిఏ సూర్యతేజా,ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ,నిష్క్రమణ మార్గాలలో పోలీసులు, ఆటవీ శాఖ, సజావుగా ఎక్సైజ్ , వాణిజ్యపన్నుల శాఖలతో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24%ఇ%7 నిరంతరం తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికలు సాగేలా చూడాలన్నారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులో ఉన్న సమస్యాత్మకమైన గ్రామలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ప్రధానంగా అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రధాన రహదారులతో పాటు అక్రమ రవాణా చేసే అవకాశం వున్న వివిధ మార్గాలపై నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీ ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించి, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# వినోద్ రావుకి యాదవ నేతల మద్దతు...







**ఖమ్మం,సూర్య ప్రతినిధి**

బోనకల్ మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్ షోలో బోనకల్ గ్రామంలో యాదవ సంఘం సభ్యులు బీజేపీ పార్లమెంటు అభ్యర్థి వినోదరావు కి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్తి మద్దతు పలికారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకుడు గంగుల పుల్లయ్య మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం యాదవ కులస్తులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం తూతూ మంత్రం గా చేసిందని విమర్శించారు. ఉచితంగా ఇస్తానన్న గొర్రలు, మేకలు ఒక సంవత్సరం మాత్రమే ఇచ్చి ఎన్నికల కాలంనాటి హామీ గా మిగిల్చారని అన్నారు. ఇప్పటివరకు అన్ని పార్టీలు తమను ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకున్నాయని, దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల కోసం చేపట్టిన చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులమై తాంద్ర వినోద రావు కి పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. తనకు మద్దతు పలికిన యాదవ నేతలకు వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. యాదవ సంఘం సభ్యులు అందరూ పార్లమెంటు ఎన్నికల్లో వారి గెలుపునకు అహర్నిశలు పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు గంగుల నాగయ్య, పిచ్చేశ్వరావు, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, గుంటి శ్రీను, గంగుల సాంబయ్య, గద్దె గోపి, గంగుల కోటేశ్వరరావు, గుమ్మ సైదులు, గంగుల శివ, నోముల జితేంద్ర, ముక్కాని రాము, వీరితో పాటు బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా...

### -ఎన్నికల ప్రచారంలో తంద్రా వినోద్ రావు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఖమ్మం జిల్లాకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు అన్నారు. పెనుబల్లి మండలంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనస్వాగతం పలికారు.పెనుబల్లి, వియం బంజర్ గ్రామాలలో యువకులు , మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వినోద్ రావుతో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పెనుబల్లి మండల ప్రజలను ఉద్దేశించి వినోద్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు దుర్వినియోగం చేసారని విమార్సించారు. తద్వారా ఖమ్మం జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యార్థులకు కావాల్సిన ప్రభుత్వ ఉద్యోగ కోచింగ్ సెంటర్స్ లేకపోవడంతో ఇటీవల విడుదలైన సివిల్ సర్వీస్ ఫలితాలలో జిల్లా నుండి ఒక్కరు కూడా సాధించలేదని అన్నా రు. జిల్లాలో పామ్ ఆయిల్ రైతులకు బోర్డ్ తేవడంలో విఫలం అయ్యారని అన్నారు. ఖమ్మం నుండి తనను అవకాశం ఇచ్చి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాకు అన్ని రకాల వనరులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్రా నరసింహారావు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మున్నా, మిశ్రా, ప్రధాన కార్యదర్శి రాము, మహేష్, రమేష్,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తేనే మానవ మనుగడ

### -డియఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్

### - వ్యాసరచన విజేతలుగా విశ్వశాంతి విద్యార్థులు

**సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్............**





– మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ న్యూఢిల్లీ వారి సహకారంతో ఈ నెల 22న వరల్డ్ ఎర్త్ డే ని పురస్కరించుకొని ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అంశంపై జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలో సత్తుపల్లి కి చెందిన విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ప్రశాంతి విద్యార్థులు చవాన్ భార్గవి ప్రథమ స్థానం,టీ. వైష్ణవి( తృతీయ స్థానం) నిలిచారు. లోహిత, కౌశల్ ప్రత్యేక సాధించారు.మంగళవారం ఏర్పాటుచేసిన బహుమతులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ (ఐఎఫ్ఎస్ )హాజరయ్యారు. భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలంటే ఇప్పటినుంచే మనం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐఎఫ్ఎస్ పిలుపునిచ్చారు.– యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్(ఏఐడి) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎర్త్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే మనం ప్రకృతి పట్ల, పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఉన్న గ్రహాలన్నింటిలో ఒక్క భూగ్రహం మాత్రమే మానవ మనుగడకు అనుకూల పరిస్థితిలో ఉన్నాయని కానీ మన అవసరాలకు భూమిని, దాని యొక్క నిజస్వరూపాన్ని నాశనం చేస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పుట్టుక నాలుగున్నర కోట్ల సంవత్సరాల క్రితం జరిగిందని ఇదొక అద్భుత గ్రహం అని దీనిని అర్థం చేసుకొని జీవనం సాగిస్తే ప్రకృతి మనకు వర ప్రసాదంగా ఉంటుందని అభిలాషించారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుంది అని హితవు పలికారు. ఈ సందర్భంగా తాను చదువుకునే రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమం అవగాహన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు . ఇప్పుడు అటవీశాఖ అధికారిగా తన వంతు బాధ్యతగా అడవులను, భూమిని దాని యొక్క సారాన్ని రక్షించడానికి నిరంతరం కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఇప్పటినుంచే మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, అవసరమైతే నిర్మూలించడం మరియు ఇతరులకు అవగాహన కల్పిస్తూ సమ్మిళిత అభివృద్ధికి పాటుపడాలని రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని, పర్యావరణాన్ని అందించిన వారం అవుతామని తెలిపారు.

# రోజుకు కోటి లీటర్లపై మాటేనటా?

**10వేల అడుగుల లోతు నుండి నీరు తోడుతున్నట్లు సమాచారం**

**మొరాయిస్తున్న మోటార్లు**

**వివరణ ఇచ్చేందుకు మేనేజర్ నిరాకరణ పై అధికారులు స్పందించవద్దన్నారంటున్న వైనం**

**సర్వరాయలో ఏం జరుగుతుందో తెలపాలంటూ నివేదిక కోరిన జిల్లా బాస్**

**గోపాలపురంలో తిరగబడ్డ రైతులు**

**తాయిలాలతో సర్దిచెప్పిన యాజమాన్యం**

**సూర్య పత్రిక కథనాలపై మల్లగుల్లాలు పడుతున్న అధికారులు**




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సర్వరాయలో భయంకరమైన నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సత్తుపల్లి మండలంలో వేల సంఖ్యలో బోర్లు ఉన్నాయని ,వాటిలో పావు వంతు బోర్లు అడుగంటాయని ,ఒక్క సర్వరాయలో మాత్రం ఏళ్ళ తరబడి నీటిని తోడుతున్న నీళ్ళు రావటానికి కారణం సుమారు 10 వేల అడుగుల లోతులో బోర్లు వెయ్యటం వల్లనేనని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. కంపెనీ నుండి రోజుకు సుమారు 40లక్షల లీటర్ల నీరు బాటిలింగ్ జరిగి పక్క రాష్ట్రాలకు పోతుందని,అయినా సరిపోవటం లేదని ,మోటార్లు సైతం మొరాయిస్తున్నట్లు కంపెనీ వర్గాల నుండి వస్తున్న సమాచారం. 10 వేల అడుగుల లోతులో బోర్లు వేసేందుకు అనుమతి లేదని , సత్తుపల్లిలో నీటి జాడ త్వరలోనే కనుమరుగవుతుందని , రైతులు,ప్రజలు సర్వరాయ దెబ్బకు కుదేలుకావటం ఖాయమని ,కంపెనీని మూస వేయకుంటే సత్తుపల్లి ప్రాంతానికి రానున్న రోజులలో నీటి గోస తప్పదని మేదావులు, విద్యావంతులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు తెలపటం విశేషం. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం ఎంత సర్వరాయ నుండి మున్సిపాలిటీకి రూ.లక్షలలో సెస్ రావాలని , సర్వరాయ షుగర్స్ ప్రతి బాటిల్ పై ఎంత సెస్ రూపాన చెల్లిస్తుందో అధికారిక లెక్కలు లేవని . రోజు కోటి లీటర్ల నీటిని తోడుకుంటున్న సంస్థ ఒక్కో బాటిల్ పై రూ.5 పైసలు సెస్ రూపంలో చెల్లించినా సత్తుపల్లి మున్సిపాలిటీకి నెలకు లక్షల్లో ఆదాయం వస్తుందని,ఏళ్ళుగా నీటిని తోడుకుంటూ కోట్లు ఆర్జిస్తున్న సంస్థ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగానే గండికొడుతుందంటున్నారు మేదావులు. ప్రజలకు 500 నుండి 1000 లీటర్ల నీటిని అందించే మున్సిపాలిటీ నీటి పన్నును సంవత్సరానికి రూ.వెయ్యి వసూలు చేస్తుండగా ,రోజుకు కోటి లీటర్ల నీటిని తోడుతున్న కంపెనీ వద్ద నుండి ఎందుకు వసూలు చెయదని అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా సూర్య పత్రికలో వస్తున్న వార్తా కథనాలపై జిల్లా బాస్ దృష్టి సారించినట్లు , సర్వరాయ కంపెనీలో ఎం జరుగుతుందో నివేధికలు అందించాలని కోరినట్లు సమాచారం. సర్వరాయపై గత మూడ రోజులుగా కథనాలు బయటకు వస్తుండటంతో కంపెనీ యాజమాన్యం సైతం రహస్యంగా పత్రికలో వస్తున్న కథనాలపై ఆరా తీస్తున్నట్లు, సమాచారం.రహస్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు ఎలా వెళ్ళుతుంది, ఎవరిస్తున్నారు. అంతర్గత విషయాలు బయటకు ఎలా వెళుతున్నాయి అంటూ కూపీ లాగే పనిలో పడ్డాయని కంపెనీలో కార్మికుల నుండి తెలుస్తున్న సమాచారం.

**గోపాలపురంలో తిరగబడ్డ రైతులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏల్లూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం గోపాలపురం గ్రామంలో గల సర్వరాయ కంపెనీ ఎదుట రైతులు ఈ నెల 16న ఆందోళన చేపట్టారని, సర్వరాయ కంపెనీ వల్లన భూగర్బ జలాలు అడుగంటుతున్నాయని,తక్షణమే కంపెనీని మూసి వేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయటంతో దిగివచ్చిన యాజమాన్యం రైతులతో చర్చించినట్లు సమాచారం.అయినా రైతులు శాంతించకపోవటంతో ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణలో పడిందని,సమీప గ్రామాలను దత్తత తీసుకోవటంతో పాటు స్థానికులకు ఉద్యోగాలు,నిరుద్యోగ యువతకు శిక్షణ శిభిరాలు ఏర్పాటు,మెడికల్ క్యాంపుల నిర్వహణ తదితర హామీలతో విరమింపచేసినట్లు సమాచారం.ఈ విషయాలపై స్థానిక సర్వరాయ మేనేజర్ వివరణ కోరేందుకు ఫోన్ లో సంప్రదించగా వివరణ ఇచ్చేందుకు నిరాకరించటమే కాకుండా,తాము ఏ సమాచారం ఇవ్వాలన్న,తమను సమాచారం నిమిత్తం కలవాలన్న కుదరదని,కంపెనీని సందర్శించటానికి అనుమతులు ఉండవని, పై అదికారుల అనుమతి తప్పని సరి అంటూనే ,మీకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ దాటవేత దోరణితో ఫోన్ పెట్టేశాడు. సమాచారం ఇవ్వటానికే ఇంత ఉలిక్కి పడుతున్నారంటే లోపల ఏమైనా జరగరానిది జరుగుతుందా అనే అనుమానులు కలుగుతున్నాయి. ప్రజలకు,అధికారులకు తెలియకుండా తెలంగాణలో బారీగానే ప్లాన్ చేస్తున్నట్టున్నారు ఆంధ్ర అధికారులు.

## ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఐదవరోజు 11 నామినేషన్లు దాఖలు

**జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో మంగళవారం ఐదవ రోజున (11) నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థులుగా కట్టకొజ్వల నాగేశ్వరరావు ఒక సెట్, అవుటపల్లి రాంబాబు ఒక సెట్, కాశిమల్ల నాగేశ్వరరావు ఒక సెట్, షేక్ సిరాజోద్దీన్ రెండు సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి రెండు సెట్లు రామసహాయం రఘురాం రెడ్డి తరఫున మద్దినేని స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, బిజెపి పార్టీ నుండి రెండు సెట్లు తాండ్ర వినోద్ రావు తరఫున సుగ్గల వెంకటేశ్వర గుప్తా, గంటల విద్యాసాగర్, సోషలిస్ట్ పార్టీ నుండి షేక్ రైస్ అన్వర్ ఒక సెట్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి కాశిన ఏవిజె. ప్రసాద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



















## యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఈ రోజు ఖమ్మం యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అధ్యక్షత ఈ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తుంబురి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచ్చార్జ ఖలీద్ మహ్మద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచ్చార్జ్ జీషన్ అహ్మద్ హాజరై యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని 5 లక్షల మెజారిటీ లక్ష్యంగా పని చేయాలని కోరారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కష్టంతోనే అధికారంలోకి వచ్చామని అన్నారు. ముమ్ముందు పెద్ద ఎత్తున ప్రచారం చేసి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసే బాధ్యత యూత్ కాంగ్రెస్ తీసుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 5 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు.తుంబురి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని అన్నారు, మీరు ఈ డోర్ టూ డోర్ క్యాంపెయినింగ్ ద్వారా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. 24/7,365 మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఆపద వచ్చినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలాగే నేను అండగా ఉంటాం మిమ్మల్ని కాపాడుకుంటాం అని అన్నారు. 9911041424 ఈ నెంబర్ కాల్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పథకాలు మన మొబైల్ ఫోన్ లో తెలుసుకోవాచ్చు అని వారు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల గృహాలకు వెళ్లి పార్టీ పథకాలు తెలిపే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబీద్, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల నరేష్, ప్రధాన కార్యదర్శులు గంగాధర్,బిచ్చాల అన్వేష్,బానోత్ సైదేశ్వర్ రావు, సర్దార్ బాబు, ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్,మధిర అసెంబ్లీ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు బొల్లం మహేష్ యాదవ్, కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షులు గద్దం రాజశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటి రమణ, మారుతి కోటేశ్వరరావు, గూగుల్ హర్ష నాయక్, భుక్య రవి, రామకృష్ణ, భుక్యా అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని దినాలు కల్పించాలి



## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు 2024-25 ఆర్థిక సంవత్సరములో మొదటి నెలలోనే మంగళవారం నాడు లక్ష మంది ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకున్నందున వారికి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తి తో సిబ్బంది పని చేసి జిల్లాలోని జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గాను జిల్లా స్థాయి, మండల స్థాయి గ్రామీణ స్థాయి సిబ్బందిని అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోరారు. యం.పి.డి.ఓ.లు, ఎం.జీ.ఎన్.ఆర్. ఈ .జీ.ఎస్ సిబ్బంది, గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి పనులు కల్పించుటకు గాను గ్రామంలోని చెరువులు, కాలువ పూడిక పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు భూగర్భ జలాలు పెరుగుదలకు సంబంధించిన పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు



# ప్రమాదవశాత్తు పొలాల చెత్తకు నిప్పు

**కాలిపోయిన ఆరు వ్యవసాయ మోటార్లు**

**రెండు గ్రామాలకు వైపు దూసుకొచ్చిన మంటలు**

**రైతులు సమిష్టి కృషి తో మంటలు అదుపులోకి...**

ప్రమాదవశాత్తు వరి పంట కొయ్య కాళ్ల కు నిప్పు అంటుకుంది... మంటలు వేగంగా అంటుకుంటూ...రెండు ఊర్ల కు అంటుకునే విధంగా దూసుకెళ్లాయి.... పొలాల వద్ద ఉన్న వ్యవసాయ మోటార్లు మంటలకు కాలిపోయాయి.పోలాలలో ఉన్న పైపులైన్ బూడిదగా మారాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు వరి పొలాలలో చెత్త కు మంటలు అంటుకున్నాయి. గాలి వీస్తుండటంతో మంటలు బలంగా వీస్తూ చెరువుమాధారం, బైరవునిపల్లి గ్రామాల వైపు మంటలు దూసుకెళ్లాయి. ఇది గమనించిన రైతులు మంటలను ఆర్పేందుకు మోటార్ల ద్వారా పొలాల్లో నీళ్లు చల్లారు. పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ద్వారా పొలాలు తడిపి మంటలు ఉధృతిని తగ్గించారు. అప్పటికీ శ్రీమాదారం గ్రామానికి చెందిన నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,ఎస్ కే ఖాదర్, పగిడికత్తుల బాలయ్య, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ లక్ష్మీనారాయణ లకు చెందిన మొత్తం ఆరు వ్యవసాయ మోటర్లు మంటలకు ఆహుయ్యాయి.నీటి సరఫరాకు వేసి నా పైపులు మొత్తం ఖాళీ బూడిదగా మారాయి.దాదాపు 40 ఎకరాల వరకు వరికొయ్య కాళ్లు తగలబడ్డాయి.పలువురు రైతులకు చెందిన తాటి చెట్లు కాలిపోయాయి. రైతులు సకాలంలో స్పందించడంతో రెండు గ్రామాలకు ప్రమాదం తప్పింది.



2లో

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** సత్తుపల్లి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్ధికీ సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రవాణ శాఖ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం





## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన..

# మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్



**సింగరేణి గ్రామంలో గాలి దుమారం, వర్షానికి కూలిన పూరి గుడిసెలు రేకులిండ్లు..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్: సింగరేణి(కారేపల్లిఏప్రిల్ 23) గ్రామంలోని బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన కడు పేదవారు కష్టపడి కూలీనాలీ చేసుకుని బ్రతుకుతూ కాలం గడుపుతున్న ఓర్వలేని ప్రకృతి కన్నెర్ర చేసి అకాల వర్షం వల్ల తమ రేకుల గుడిసెలు గాలి దుమారానికి కూలిపోవటంతో వారి దుఃఖాని చూసిన మైనార్టీ నాయకుడు వారి బాధను చూసి తనకు తోచిన విధంగా ఉడతా భక్తిగా ఆర్థిక సాయం అందించారు.బట్టు చంద్రకళ భరత్నగర్ కాలనీలో మైప్ప పీరయ్య, ఇదే కాలనీకి చెందిన మారోజు రాంబాబు రమ్యల పూరి గుడిసె పై చెట్టు పడటంతో కుప్పకూలిన ఇల్లు,దాసరి భద్రయ్య కుటుంబాలకు







,మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాహాయం అందజేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ గాలి దుమారం వర్షం ప్రభావంతో బట్టు చంద్రకళ ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం తడిసి ముద్దయినాయి.ఆర్థిక పరిస్థితి సరిగా లేని ఆ కుటుంబాలకు నేనున్నాను అనే భరోసాతో షేక్ గౌసుద్దిన్ ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలకు అండగా నిలిచారు. ఇంకా ఇలాంటి మహానుభావులు ఉండబట్టే సమాజంలో నీతి నిజాయితీ ధర్మం బ్రతికి ఉందని కాలనీవాసులు అనుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం డొంకెన రవీందర్ గౌడ్,ఎండి కలియుల్లా ఖాన్,సోమందుల నాగరాజు,బీసీ కాలనీ సావిత్రి,పెద్దలు సమ్మయ్య,వెంకన్న నాగేశ్వరరావు,భరత్ నగర్ కాలనీ చెందిన పెద్దలు ముత్తయ్య వినోద్ బాలకృష్ణ భద్రయ్య ఫిరోజ్ అబ్దుల్ వాహెబ్ ముస్తాక్ సోను మోసిన్ షేక్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



వైరా. ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్, వైరా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు.జన్నారం, జన్నారం ఎస్టీ కాలనీ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యుత్ త్రాగునీరు టాయిలెట్లు తదితర సౌకర్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో ఘనంగా హనుమాన్ జయంతి





వైరా..ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా బుధవారం హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏనుకూరు ,టి ఎల్ పేట, ఇమామ్ నగర్ ,రాజలింగాల గ్రామాల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు టిఎల్ పేట రామాలయానికి చేరుకుని అక్కడ నుంచి పది కిలోమీటర్ల శోభయాత్రతో పాటు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. హిమామ్ నగర్ లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఏనుకూరు రామాలయం దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు.జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ గ్రామాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందన



వైరా. ఏనుకూరు సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మరావుపేట ఓమ్ ఆదిత్య గాయత్రి పాఠశాలలో వివిధ పోటీ పరీక్ష లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం బుధవారం అభినందించారు. ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులను,బాస్కెట్బాల్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి భావన ధాత్రిని అభినందించారు. సీఈఓ లో సీటు సాధించిన బానోతు వెన్నెలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసరి రమేష్, కరస్పాండెంట్ రామకృష్ణ,బాస్కెట్బాల్ అసోసియేషన్ చైర్మన్ రమణ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

## -ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం ధరిత్రి నీ కాపాడుకుందాం

## - ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తేనే మానవులకు మనుగడ



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:- మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ న్యూఢిల్లీ వారి సహకారంతో ఈ నెల 22న ఎర్త్ డే ని పురస్కరించుకొని ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అని అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐఎఫ్ఎస్ హాజరయ్యారు. భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలంటే ఇప్పటినుంచే మనం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని వీలైతే పూర్తిగా నిర్మూలించాలి అని జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐఎఫ్ఎస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాణాపురం నందు నిర్వహించిన ఎర్త్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే మనం ప్రకృతి పట్ల పర్యావరణం పట్ల మంచి అవగాహన పెంపొందించుకోవాలని ఉన్న గ్రహాలన్నింటిలో ఒక్క భూగ్రహం మాత్రమే మానవ మనుగడకు అనుకూల పరిస్థితిలో ఉన్నాయని కానీ మన అవసరాలకు భూమిని దాని యొక్క నిజస్వరూపాన్ని నాశనం చేస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు భూమి పుట్టుక నాలుగున్నర కోట్ల సంవత్సరాల క్రితం జరిగిందని ఇదొక అద్భుత గ్రహం అని దీనిని అర్థం చేసుకొని జీవనం సాగిస్తే ప్రకృతి మనకు వర ప్రసాదంగా ఉంటుందని అభిలాషించారు ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుంది అని హితవు పలికారు ఈ సందర్భంగా తాను చదువుకునే రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమం అవగాహన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు ఇప్పుడు అటవీశాఖ అధికారిగా తన వంతు బాధ్యతగా అడవులను భూమిని దాని యొక్క సారాన్ని రక్షించడానికి నిరంతరం కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులంతా ఇప్పటినుంచే మొక్కలు నాటడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అవసరమైతే నిర్మూలించడం మరియు ఇతరులకు అవగాహన కల్పిస్తూ సమ్మిళిత అభివృద్ధికి పాటుపడాలని రాబోయే తరాలకు మంచి వాతావరణాన్ని పర్యావరణాన్ని అందించిన వారం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొనడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని పిల్లల ద్వారా మంచి అవగాహన పెంపొందించడం మంచి విషయమని ఎయిడ్ సంస్థ బాధ్యులను ప్రశంసించారు.- ఏఐడీ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాద్ మాట్లాడుతూ 1970లో అమెరికాసెనిటర్ గేరాల్డ్ నెల్సన్ యొక్క వినూత్న ఆలోచనకు రూపమే ఈ ఎర్త్ డే అని ఆదర్శకంలో ఉన్న మంచి వాతావరణ పరిస్థితులు ఇప్పుడు లేవని దానికి కారణం ప్లాస్టిక్కు విరివిగా వాడడమేనని అన్నారు గాలి కాలుష్యం భూమి కాలుష్యం వలన రాబోయే తరాలకు త్రాగునీరు కూడా దొరకదని కావున అందరూ కలిసి ప్లాస్టిక్కు నివారించడానికి నడుంబించాలని పిలుపునిచ్చారు సంస్థ తరఫున నిరంతరము అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ముందుగానే నిర్వహించిన వ్యాసరచన పోటీలు విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొంటో, ప్రశంసా పత్రం, శాలువాలను అందించారు అనంతరం బాల బాలికలు ప్లాస్టిక్ భూతంపై నాటికలను ప్రదర్శింపజేసి అతిథులను ఆలోచింపజేశారు.ఈ సందర్భంగా బాణాపురం పాఠశాల అభివృద్ధి కొరకు ఏ ఐ డి సంస్థ బాధ్యులు వాణి 5000 రూపాయలను ప్రధానోపాధ్యాయులకు బహుకరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తూ ప్రకార్డులు పట్టుకొని ప్లాస్టిక్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధి వీధి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు, అలాగే గ్రామంలో సేకరించినటువంటి కింటన్నర ప్లాస్టిక్ వ్యర్థాలను స్థానిక గ్రామపంచాయతీ వారికి అందించడం జరిగింది.దానిని రీసైకిల్ చేసే విధంగా చేయమని కోరడం జరిగింది సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వినియోగించవద్దని సాధ్యమైనంత తొందరగా అని బాణాపురం గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా రూపుదిద్దేలా చైతన్యవంతం కల్పించడం జరిగింది వ్యాసరచన పోటీ విజేతల వివరాలు ప్రథమ బహుమతి సిహెచ్ భార్గవి విశ్వశాంతి విద్యాలయం సత్తుపల్లి ద్వితీయ బహుమతి బి లికిత బేబీ మూన్ హై స్కూల్ ఈ నందిత హార్వెస్ట్ స్కూల్ ఖమ్మం, తృతీయ బహుమతి టీ వైష్ణవి విశ్వశాంతి హై స్కూల్ సత్తుపల్లి జి గ్రేస్ ఏంజెల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రొద్దుటూరు టీ తన్మయి హార్వెస్ట్ స్కూల్ ఖమ్మం ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాద్ వాణి మండల తాసిల్దార్ రామారావు ఎఫ్ ఆర్ వో శ్రీనివాసరావు ఎంఈఓ రామాచారి కార్యదర్శి నాగమణి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాజేష్, పాపయ్య ,రామదాసు ,రవిచంద్ర మల్లిఖార్జున్, మరికంటి నాగేశ్వరరావు, ఉపేందర్, మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి బేబీ మూన్ విశ్వశాంతి హార్వెస్ట్ మై స్కూల్ హైస్కూల్ జడ్పీఎస్ఎస్ ప్రొద్దుటూరు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మడుపల్లి బస్తీ ధావాఖానలో వైద్యుడిని కొనసాగించాలి

## -మెడికల్ ఆఫీసర్‌కు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం



మధిర,సూర్య మేజర్ న్యూస్: మధుర మున్సిపాలిటీ మడపల్లి నందు ఏర్పాటుచేసిన బస్తీ దావకానాలు ప్రతినిత్యం వైద్యుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం ఇంచార్జ్ వైద్యులు పృథ్వీ రాజుకు సిపిఐ మధిర మండల కార్యదర్శి వూట్ల కొండలరావు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు వందలాదిమంది ప్రజలకు ఉపయోగపడే మడుపల్లి బస్తీ దావఖాన లో ప్రజలకు అందుబాటులో ఉండేలా విధంగా వైద్యుడిని కొనసాగించాలని ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ పృథ్వీ నాయక్ ను కోరారు.దాదాపు 8 వేల జనాభా ఉన్న కారణంగా ప్రభుత్వం మడుపల్లి గ్రామానికి బస్తీ దావకానను మంజూరు చేసిందన్నారు. గతంలో వైద్యులు ఉన్న సమయంలో వైద్య సేవలను ప్రజల వినియోగించుకున్నారని ప్రస్తుతం వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు వైద్యాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా పోరాటం చేయడం లేదని లోక్ సభ ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజునే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు పరిస్థితులను గమనించి ఒక వైద్యుడ నీ రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, పొన్నవల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ తప్పని సరి...ఎస్సై కిరణ్ కుమార్...

**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ ...**
ప్రతి రాజకీయ పార్టీ, ప్రజలు ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి, నిబంధనలను తప్పని సరిగా పాటించాలని ,కూసుమంచి ఎస్సై కిరణ్ కుమార్ మంగళవారం నాడు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎన్నికల కోడ్ అమలైన తేదీ నుండి నేటి వరకు 525, బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో 25 బెల్ట్ షాపుల మీద కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు నిత్యం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఖమ్మం కలెక్టర్ సూచనల మేరకు రైతులు హైవే మీద సర్వీస్ రోడ్ల మీద, గ్రామాల్లో సర్వీసు రోడ్ల మీద ధాన్యం, మిర్చి వంటి పంటలను ఆరపోయవద్దని, అలా ఆరపోయడం వల్ల తరచు వాహనాలు



ప్రమాదాలు జరిగి పలువురు వ్యక్తులు మృతి చెందిన ఘటనలు ఉన్నాయని కావున రైతులు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యాన్ని రోడ్ల మీద ఆరుదల కు పోయవద్దని సూచించారు.ఇక పై ఎవరైనా అలా ఆరపోస్తే కేసులు పెడతామని ఎస్సై తెలిపారు.
అదే విధంగా మండల ప్రజలు మైనర్ బాల, బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వరాదని, అలా మైనర్లుకు వాహనాలు ఇచ్చిన తల్లిద ండ్రులు మీద కేసులు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు కాలువలు, వ్యవసాయ బావులలో ఈతకు వెళ్లి మృత్యువాత పడే అవకాశం ఉన్నందున తల్లి దండ్రులు జాగ్రత్త పడాలని, ఈత సరదాతో విలువైన ప్రాణాలు పోగుట్టుకోరాదని సరైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## -సి.ఎం.డి వరుణ్ రెడ్డి

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ,వినియోగదారులకు గౌరవమిస్తూ,సిబ్బంది సఖ్యతతో మెలగాలని సూచించారు విద్యుత్ శాఖ సి.ఎం.డి వరుణ్ రెడ్డి.మంగళవారం సత్తుపల్లిలో గల విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిదిలో విద్యుత సరఫరా, పరిస్థితులను సమీక్షించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను డి.ఈ ని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో ఓవర్ లోడ్ పి.టి.ఆర్.ఏ (ట్రాన్స్ ఫార్మర్) ప్రతిపాదనలు , కిష్టాపురం సబ్ స్టేషన్ నుండి కందుకూరు సబ్ స్టేషన్ మధ్య లింక్ లైన్ ప్రతిపాదనలు.కల్లూరు, తల్లాడ మండలాల్లో కొత్త సబ్ స్టేషన్ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న వ్యవసాయ కనక్షన్



లు వచ్చే నెలలో పూర్తి చేయాలన్నారు. కార్యాలయాన్నికి విచ్చేసిన సి.ఎం.డి కి , డి.ఈ ఎల్. రాములు నాయక్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ ప్రసాద్ బాబు , రూరల్ ఏ.ఈ సుజాత ,పట్టణ ఏ.ఈ శరత్ బాబు, ఓ అండ్ ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఎంసెట్ జయప్రదం చేయండి




**వైరా. సూర్య మేజర్ న్యూస్:-**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల జరిగే మోడల్ ఎంసెట్ మరియు నీట్ పరీక్షను జయప్రదం చేయాలని వైరా డివిజన్ ఎస్ ఎఫ్ ఐ అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల నాగరాజు కోట ప్రేమ్ కుమార్ కోరారు.మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో మోడల్ ఎంసెట్ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నాగరాజు, ప్రేమ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో 27 28 29 తేదీలలో మోడల్ ఎంసెట్ జరుగుతుంది...ఎంసెట్ నీట్ విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు , పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ఆలోచనలో భాగంగా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ నిపుణులు బృందం తో ప్రశ్న పత్రాలు రూపొందించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఉపాధ్యక్షులు వేమూరి అజయ్ హేమంత్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకును సందర్శించిన సెంట్రల్ బ్యాంక్ చైర్మన్- దొండపాటి





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు మంగళవారం ఎర్రుపాలెం డిసిసిబి బ్యాంకుబ్రాంచ్ ను సందర్శించారు.ముందుగా పెద్ద గోపవరం సొసైటీలో నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనులను పరిశీలిం చారు. ఎర్రుపాలెం డిసిసి బ్యాంకులో బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్ర రావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని సొసైటీలచైర్మన్లు,సీఈఓ లతో సమావేశం నిర్వహించారు.సొసైటీల చైర్మన్లు బ్యాంకు సిబ్బంది దొండపాటి వెంకటేశ్వరరావును శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్స్, డ్రాయల్స్,రైతుల యొక్క పంట రుణాల రెన్యువల్ లను త్వరగతిన పూర్తిచేసిన అధ్యక్షులను, సిబ్బందిని అభినందించారు.2023u 24 సంవత్సరంలో ఇచ్చిన టార్గెట్లను పూర్తిచేసిన విధంగానే 24,25 సంవత్సరపు టార్గెట్లను కూడా పూర్తి చేసి బ్యాంకు అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్రరావు, సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివ రావు,మూల్పూరు శ్రీనివాసరావు, శీలం అక్కిరెడ్డి,వెన్నపూస కృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, క్యాషియర్ భానుప్రియ, సూపర్వైజర్ మహేష్ బాబు, సీఈవోలు శివారెడ్డి, ఏసుబాబు,మోహన్ రావు,వీరారెడ్డి,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జూలై నుండి పెన్షన్ సవరణ అమలు చేయాలి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**
పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధాన ంగా 30 శాతం ఫిట్మెంట్తో పెన్షన్ సవరణ,మానిటరింగ్ బెనిఫిట్ లను జులై నుండి అమలు చేయాలని, కంట్రిబ్యూషన్ లేకుండా నగదు రహిత వైద్యం అందేలా హెల్త్ స్కీమ్ ఉండాలని, గత వేతన సవరణ కమిషన్ ఇచ్చిన సూచనలు అమలు చేయాలని ఎయిడెడ్ , ఇతర పెన్షనర్లకు మెడికల్ రీఎంమెంబర్స్ మెంట్ వర్తింపజేయాలని ,కనీస పెన్షన్ 30,000 , మెడికల్ అలవెన్స్ 3000, ఫ్యునరల్ చార్జెస్ 50000 ఇవ్వాలని, 398 రూపాయల వేతనంతో పనిచేసిన కాలానికి నూషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కమ్యూటేషన్ 50% గ్రాడ్యుటి 30 లక్షలు గా ఉంచి సిపిఎ పది సంవత్సరాల్లో పూర్తి చేయాలని ,పెన్షనర్లకు ఇంటి అద్దె అలవెన్స్ ఇవ్వాలని, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ని పునర్దించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు నాగేశ్వరరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కే వైకుంఠరావు ,ముఖ్య కార్యదర్శి ఎంఎస్ఆర్ శర్మ ,గౌరవ అధ్యక్షులు పద్మారావు, కోశాధికారి జి వి ఎన్ సాయిలు పాల్గొన్నారు.

# నేరుగా వరి విత్తే విధానంపై రైతులకు అవగాహన సదస్సు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ద్వారా మంగళవారం నేరుగా వరివిత్తే విధానం గురించి రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా,దమ్ము చేయకుండా పొడి దుక్కిలో సీడ్ డ్రిల్ ద్వారా వరి వేసే పద్ధతి , దమ్ము చేసిన పొలంలో వెదజల్లడం , డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తే విధానాన్ని , ఇలా వేసిన, వరిలో కలుపు నియంత్రణ, ఎరువుల యాజమాన్యం గురించి, ఈ విధానం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ,ఈ పద్ధతిలో పాటించవలసిన మెళకువల గురించి వారు తెలియజేశారు. అనంతరం రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకున్నారు. అనంతరం అశ్వరావుపేట ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు మామిడిలో పండు ఈగ నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర, కూసుమంచి డివిజన్లోని నాలుగు మండలాల ఏవోలు వాణి అరుణకుమారి, సీతారాం రెడ్డి, నాగేశ్వరరావు, ఏఈవోలు రైతులు, పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి!

## -కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుపతిరెడ్డి,



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా జీవిం చాలని కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుపతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో ఇటీవల జరిగిన అల్లర్ల దృశ్య ఇరువర్గాల వారిని స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ఘర్షణల కు పాల్పడే వారిని గుర్తించి గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ఉండేలా ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామనిఅయన హెచ్చరించారు.

# కోరం కనకయ్య ఎమ్మెల్యే గారి పర్యటన విజయవంతం చేయండి

**– మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి**



**సూర్య మేజర్ న్యూస్:** ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు ఉదయం 8 గంటలకు కామేపల్లి లో ఒక వివాహ వేడుకలో పాల్గొంటారు. అనంతరం గ్రామంలో RRR మెమోరియల్ ఎక్సలెంట్ యూత్ ఆధ్వర్య లో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పొన్నెకల్లులో ఒక వివాహ వేడుకల్లో పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ అభిమానులు పార్టీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నారు

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు!



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండల పరిధిలో మిట్ట మధ్యాహ్నం అయినా వీధిలైట్లు వెలుగుతూ ఉండ డంపై ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఇలా వెలగ డం వల్ల కరెంటు వృధాతో పాటు ఎస్ఈడి బల్బుల సామర్థ్యం తగ్గుతు ందని. మండల ప్రజలు అంటున్నారు. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను సంబంధిత సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది.వీధి లైట్లు నిరంతరం వెలుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి వీధిలైట్లు పగలు వెలగకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రావినూతల లో గల 116, 117, 118, 119 జానకీ పురం లోనే 130 పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ జి మధుసూదన్ నాయక్ మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో గల మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని మండల ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. విధులలో ఉన్న అధికారులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా తగు జాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలని వారిని ఆదే ఆదేశించారు. ఆయన వెంట మండల తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు నాయక్, గిర్దావర్-1 గుగులోతు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి వరుగు గోపీచంద్, జొన్నలగడ్డ అశోక్ కుమార్, పోలింగ్ కేంద్రంల యొక్క బూతులు లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించాలి : నామ

**– ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టాలి : సండ్ర**

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నియోజకవర్గ సోషల్ మీడియా %ం% యువత విభాగ ముఖ్య .నాయకుల ఆత్మీయ సన్నాక సమావేశం స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఏర్పాటు చేసిన సమా వేశంలో పాల్గొని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు మాట్లాడుతూ తనను గెలిపించాల్సిన బాధ్యత యువతపైనే ఉందని, తన గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేసి , తన గెలుపునకు కృషి చేయాల న్నారు.సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ యువతకు కేసీఆర్ ప్రభుత్వం ఎక్కువ అవకాశాలు కల్పించిందని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణా లో జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ,ప్రజల్ని చైతన్య పర్చి, నామ నాగేశ్వరావు గెలుపునకు విస్తృత ప్రచారం చేయాలన్నారు.





ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల కమిటీ అధ్యక్షులు ఎస్ కే రఫీ ,యాగంటి శ్రీనివాసరావు ,నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు, సీలపురెడ్డిరెడ్డి హరికృష్ణ రెడ్డి ,వనమా వాసు, పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి

**ఖమ్మంరూరల్, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పెరుమళ్ళపల్లి ప్రేమ్ కుమార్ మంగళవారం ఉదయం పది గంటల సమయంలో గుండెపోటుతో స్వగ్రామంలో మరణించాడు.ప్రేమ్ కుమార్ మరణంతో ఆయ కుటుంబంలోవిషాదఛాయలుఅలుముకున్నాయి. విషయం తెలుసుకున్న రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వర్లు. ప్రేమ్ కుమార్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పి , అంతిమ యాత్రలో పాల్గొని శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. అంతిమయాత్రలో దండ్యాల వెంకటేశ్వర్లు తోపాటు యువజన నాయకులు నాగండ్ల భార్గవ్ ఊదర మహేష్ బొడ్డు ఉపేందర్ జమ్మి వీరబాబు మరికంటి చిన్న ఉప్పలయ్య కోరిన,వెంకటనారాయణ చింతామల్ల ధర్మరాజు టి పి సి సి సభ్యులు నాగండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు బాధిత కుటుంబాన్ని మనోధై





ర్యాన్ని కల్పించి అనంతరం కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రేమ్ కుమార్ బతికున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఎలలేని సేవలు చేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మృతి చెందిన ప్రేమ్ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు..

# కార్మిక హక్కుల రక్షణకై పోరాడండి

**–ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి, –మేడే పోస్టర్ ఆవిష్కరణ**

**ఖమ్మం సూర్య ప్రతినిధి..**




మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాడాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్లో 138వ మేడే దినోత్సవ గోడ ప్రతులను స్థానిక ఏఐటియుసి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అనేది పోరాట స్ఫూర్తికి చిహ్నమని పని గంటల తగ్గింపు కోసం మొదలైన పోరాటం అనేక ఉద్యమ పోరాట విజయాలను అందించిం దన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారి 104 ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి నేతృత్వంలో కార్మికోద్యమం మొదలైందన్నారు. కమ్యూనిస్టు నేత సింగారవెలిశెట్టి 1923లో ఎర్ర జెండాను ఎగురవేశారని ఆ రోజు నుంచి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, కార్మిక హక్కుల రక్షణ కోసం, సాధన కోసం ఎర్ర జెండా నీడన ఏఐటియుసి పోరాడుతుందన్నారు. 180 దేశాలలో నిర్వహించుకునే మేడే ఉత్సవాలు కార్మిక హక్కుల రక్షణ దినోత్సవంగా పాటించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, నాయకులు రావి శివరామకృష్ణ, ఎండి జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు, పోటు పూర్ణచంద్రరావు, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీ నగర్‌లో ఘనంగా 'రెజొ కే.జి. వర్సిటి గ్రాడ్యుయేషన్' వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీనివాసులు,






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా బి.శ్రీనివాసులు, ఎ.సి.పి. ట్రాఫిక్ ఖమ్మం రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్ డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్భంగా రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ గౌను తొడుక్కుని, తలపై టోపీలు పెట్టుకుని స్నాతకోత్సవ వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా చేసి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.శ్రీనివాసులు, ఎ.సి.పి. ట్రాఫిక్, మాట్లాడుతూ కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుందని ,నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగుపెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్పూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేశారు . యునివర్సిటి స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రి పట్టా ఇస్తున్నట్లుగా కే.జి.గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సహాన్ని కలిగిస్తున్న రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. భావి భారత పౌరులు, నవ భారత నిర్మాతలు అయిన విద్యార్థులను బాల్యం నుండే మంచి క్రమశిక్షణ, వినయం, విదేయతతో పాటు చక్కటి విద్యను అభ్యసించి మీ తల్లిదండ్రులు, గురువులు, దేశం గర్వించదగిన వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి రెజొనెన్స్ స్కూల్ విద్యాప్రణాళిక ఎంతో అద్భుతంగా ఉందంటూ భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.కె.జి.కాన్వకేషన్ పండుగకి ఆహ్వానించి బాల్యం ఎంత మధురంగా ఉంటుందో మళ్ళీ నాకు గుర్తు చేసి నాకు కొత్త అనుభూతిని కలిగించిన రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ, తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన భోదన చేస్తూన్నమంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందలను, ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారంటూ వివిధ వేషాధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదిస్తూ ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ప్రజాస్వామ్య పతిష్ఠతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటువేసేలా, ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కొరకు కల్లూరు మండలం, చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి. సుధాకర్ రావు చేపట్టిన చైతన్య యాత్రను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు ఉన్న ప్రతి పౌరులు తమ ఓటుహక్కు వినియోగించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ముఖ్య ప్రణాళికాధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనిధి కాన్సెప్ట్ లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్..

## పాఠశాల కరస్పాండెంట్ బి. అంజనబాబు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆతుకూరు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు.యు.కే.జీ మరియు ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్ వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ %ఢ% ప్రిన్సిపాల్ బి. అంజన బాబు అందజేశారు. చిన్నారులలో చదువు యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వారి ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఐఐటి జేఈఈ నీట్ లాంటి పోటీ పరీక్షలకు కావల్సిన విజ్ఞానాన్ని అందించే ముఖ్య ఉద్దేశంతో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ ను ఇక్కడ స్థాపించామని, ఇక్కడ చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పై తరగతులలో బాగా రాణిస్తున్నారని, విశాలమైన ప్రాంగణంలో ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ బాల్యానికి తగిన విధంగా విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చెందు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంబైపిసి కి ప్రాధాన్యత ఇస్తున్నామని కావున మేము అందిస్తున్న విలువైన విద్యను ఈ ప్రాంత విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాక్ష్యం యాప్ ద్వారా వికలాంగులకు అవగాహన

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

ఓటు హక్కు వినియోగంపై మండల ఎం ఎస్ పి అధ్యక్షతన మండల సమైఖ్య సభ్యులకు తాసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు లు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల సమాఖ్య ఓబి సి సభ్యులు వివోఏలకు తగు సూచనలు జారీ చేశారు. వారు మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో వారు తెలిపారు. డీపీఎం శ్రీనివాస్ వివో ఏ లతో సాక్ష్యం యాప్ ను డౌన్లోడ్ చేయించి దివ్యాంగులకు, వికలాంగులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి వారి వివరాలు సాక్ష్యం యాప్ నందు నమోదు చేసే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఫామ్ జ్యోతి డ్రోక్రా ఈవో రత్నకుమారి డిఎంజి జనార్దన్ రావు ఫామ్ శ్రీనివాసరావు సీసీలు రామారావు శ్రీనివాస్ కృష్ణయ్య నరేందర్ ఎంఎస్ఎ సిఓ పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా అంబటి ఈశ్వర్

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు అంబటి సుబ్బారావు కుమారుడు ఈశ్వర్ నియమితుడయ్యాడు. మంగళవారం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ ఆఫీసులో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి సంతోష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబటి ఈశ్వర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యత తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అందరినీ కలుపుకుపోతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు ఈశ్వర్ ను అభినందించారు.




# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మట్టా

**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్....**



సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామానికి చెందిన నూతన దంపతులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియజేశారు. విఎం బంజర్ గ్రామానికి చెందిన అడ్వకేట్ టీవీజీబి భాస్కర రావు గుండెపోటుతో మంగళ వారం మృతిచెందగా ఆయన పార్టీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మండల పాడు గ్రామానికి చెందిన పోతురాజు కిషోర్ తల్లి పోతురాజు యేసు పూర్ణ మృతిచెందగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిలుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో చేతి పంపులు

## చేతి పంపుల వైపు చూడని అధికారులు

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో చేతిపంపులు నిరుపయోగంగా ఉన్నాయి. మరమృత్తులు నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. చేతి పంపులను అధికారులు పట్టించుకోక పోవడంతో నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. వీటిపై అధికారులు గానీ, పంచాయతీ సెక్రటరీ సైతం పట్టించుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనంగా మారాయి. త్రాగునీరు సమస్య లేకుండా చేతిపంపులను వినియోగంలో తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సమ్మర్ లో ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా మండల యంత్రాంగం కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తుంది. అయినా ఎక్కడో ఒకచోట ఈ సమ్మర్లో నీటి సమస్య ఉండే అవకాశం ఉంటుంది. గ్రామాలలో తదితర సమస్యల కారణంగా మండలంలో ఏదో ఒక గ్రామంలో నీటి సమస్య ఉంటుంది. ఈ చేతిపంపులను వినియోగంలోకి తెస్తే ఆ కొంత సమస్య కూడా ఉండదని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని చేతిపంపులను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

# కార్మిక హక్కులు, రాజ్యాంగం రక్షణకు బిజెపిని ఓడించాలి




– సిఐటియు సదస్సులో రమేష్ కుమార్ మక్కడ్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కార్మికహక్కుల రక్షణ ,రాజ్యాంగం పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ప్రముఖ న్యాయవాది, రాజకీయ విశ్లేషకులు రమేష్ కుమార్ మక్కడ్ కాక్మికులకు విజ్ఞప్తిచేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికలు,కర్తవ్యాలు అనేఅంశంపై జరిగిన సదస్సులో రమేష్ కుమార్ మక్కడ్ ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు.బిజెపి పాలనలో అవినీతి చట్టబద్ధం చేశారని అందుకు ఎన్నికల బాండ్లు ఒక ఉదహరణ అని పెర్కొన్నారు.కార్పోరేట్ కంపెనీల స్పాన్సరింగ్‌తో బిజెపి నడుస్తుందని అన్నారు.10 సంవత్సరాల పాలన మొత్తం బాడా బడా సంపన్నుల సేవతోసాగిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి ఎంపిలు మంత్రులు బహిరంగంగా ప్రకటించటం గమనిస్తే దేశంలో ప్రజాస్వామ్యం నియతృత్వంగా మారిపోయిందని అర్థమవుతుందని అన్నారు.రాజ్యాంగబద్ధంగా స్వయంప్రతిపత్తితో పనిచేయవలసిన ఎన్నికల కమిషన్, సిబిఐ, ఐటి, ఈడి, వంటి సంస్థలను బిజెపి తనజేబుసంస్థలు మార్చిందన్నారు. బిజెపి వాషింగ్ మిషన్‌లో చేరిన అవినీతిపరులు నీతిమంతులుగా మారుతున్నారని ఎద్దేవచేశారు. కార్మిక చట్టాలను, ప్రజాస్వామ్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని ఓడించకపోతే దేశం ఇవే చివరిఎన్నికలు గా మారతాయని అన్నారు.ధరల నియంత్రణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలకల్పనలో బిజెపి విఫలమైందన్నారు. భక్తి , మతం వంటి సున్నితమైన విషయాలను రాజకీయాలకు వాడుకుని విద్వేశాలను రెచ్చగొడుతుందని అన్నారు.భక్తి ,మతం అని ముసుగులో బిజెపి సాగిస్తున్న ఆర్థిక,సామాజిక ,సాంస్కృతికి దోపిడిచేస్తుందని అన్నారు. సిఐటియు జిల్లాకార్యదర్శి ఎజె.రమేష్ మాట్లాడుతూ బిజెపి ఓటమి కోసం ప్రతి కార్మికుడిన కలిసి ప్రచారం చేయాలని సిఐటియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరపత్రాలు, బుక్ లెట్స్, సదస్సులు, జనరల్ బాడీసమావేశాలు, కార్మిక నివాస ప్రాంతాలలో ప్రచారం చేయాలని సిఐటియు నిర్ణయించిందని తెలిపారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్లు గద్దల శ్రీను,ఈసం వెంకటమ్మ, డి.వీరన్న, దొడ్డా రవికుమార్, ఎస్.ఎ.నభి, కె.సత్యా, జిల్లా కమిటి సభ్యులు భూక్యా రమేష్, టి.కృష్ణ, సుశీల, నాగరాజు, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన పాఠశాలలు

**– విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేసిన హెచ్ఎం విజయలక్ష్మి.**

**–పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు.**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట జడ్పీ హైస్కూల్ వేసవి సెలవుల నిమిత్తం మంగళవారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలు విపరీతంగా ఉన్నందున విద్యార్థులు ఎండల్లో తిరగరాదని పలు సూచనలు చేశారు. ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు రాబోయే తరగతిపుస్తకాలు తీసుకొని ఇంట్లో ఉండి స్టడీ చేయాలన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి క్రమశిక్షణలో మెరిసే విధంగా చూడాలన్నారు. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలంటే క్రింది స్థాయి విద్య మంచి నాంది అని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు బైకులపై అతివేగంగా తిరగరాదు అని, స్టైలిష్ గా హెయిర్ కటింగ్ లు చేసుకోరాదని సూచించారు. నేటి బాలలే, రేపటి పౌరులని, మంచి క్రమశిక్షణతో విద్యార్థులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌బాబు, కేశవరావు, వాణి, రామారావు, కన్నయ్య, నాగరాజు, రాజేందర్‌రావు, తిరుపతిరావు, పిటి అనిల్, అటెండర్ సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు వెళ్లిన జడ్పీటీసీ, నేతలు



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)–మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత నామినేషన్ కార్యక్రమానికి జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతతో పాటు బూర్గంపాడు మండల నాయకులు మంగళవారం తరలివెళ్లారు. తొలుత ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను తన క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని కవితకు మద్దతు పలికారు. ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, కార్యదర్శి తిరుపతి ఏసోబు, యువజన విభాగం అధ్యక్షులు సోము లక్ష్మిచైతన్యరెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహాశీల్దార్, ఎంపీడీవో.

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహాశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సందర్శించి వసతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు మౌలిక వసతులు పరిశీలించినట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, తదితరులున్నారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అందించిన పోలీసులు





గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – పోగొట్టుకున్న 2 సెల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ఉపయోగించి వెతికి పట్టుకొని గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కిన్నెర రాజశేఖర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఇప్పటివరకు సుమారు 16 ఫోన్లను అప్పగించామని ఇకమీదట ఫోన్ పోగొట్టుకున్న వారు బాధపడాల్సిన పనిలేదని వెంటనే గుండాల పోలీస్ స్టేషన్లో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారు ప్రవేశపెట్టిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఫోన్లను వెతికి పట్టుకొని బాధితులకు అప్పగించటం చాలా సంతోషంగా ఉందని దీనికి కృషిచేసిన గుండాల పోలీస్ సిబ్బంది వెంకట్, రాంబాబు, మంగీలాల్, రాము, సత్యనారాయణలను ప్రత్యేకంగా సత్కరించి ఇటువంటి మరెన్నో సేవలు చేస్తూ బాధితులకు అండగా ఉంటూ సేవ చేయాలని సూచించారు. పోగొట్టుకున్న ఫోన్లు దొరకవని నిరాశ పడిన తమకు ఫోన్ దొరకడం చాలా ఆనందంగా ఉందని పోలీసుల తీరు పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

# సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి, డైరెక్టర్ కే.వరుణ్ రెడ్డి



సింగరేణి కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే.వరుణ్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. తొలుత సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాలు వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని ఆహ్వానించారు. అనంతరం వారు 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కార్యాలయంలో సోలార్ ప్యాంట్ విస్తీర్ణం, ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ యొక్క వివరాలను డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సింగరేణిలో మునుముందు ప్రారంభించబోతున్న 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్, పవన విద్యుత్ ప్లాంట్ యొక్క వివరాలను వివరించడం జరిగింది. అనంతరం 10.5మెగావాట్ల సోలార్ ప్యాంట్‌లోని ఎస్‌సిఎడిఎ సిస్టం, ఇన్వర్టర్ పనితీరును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎం సోలార్ జానకిరామ్, జిఎం డబ్ల్యూఎస్ అండ్ ఈఎం ఫ్రిజ్రాల్డ్ , ఏజీఎం (ఈ అండ్ ఎం) కొత్తగూడెం ఏరియా వి.వి.దుర్గాప్రసాద్, ఏ.జి.ఎం (ఈ అండ్ ఎం) మణుగూరు ఏరియా నర్సిరెడ్డి, ఎస్ ఓ టు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) కె.వి. రావు, ఈఈ (ఈ అండ్ ఎం) బి.శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అంకమ్మ తల్లి జాతర...

- అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు..
-అత్యంత వైభవంగా గోపయ్య- తిరుపతమ్మ కళ్యాణం..
- పెద్ద ఎత్తున మహా అన్నదానం..





అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని గ్రామదేవత శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈనెల 18 నుండి ప్రారంభమైన తిరునాళ్ల మంగళవారంతో ముగిసింది. చివరి రోజు ప్రబ బండి, అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె, గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులు అమ్మవారికి మొక్కుబడులు నైవేద్యాలు సమర్పించారు. గత ఏడాది తిరునాళ్లకు వచ్చి కోర్కెలు మొక్కుకున్న వారికి అన్ని శుభాలు కలగడంతో ఈ ఏడాది మళ్లీ తిరునాళ్లకు వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అన్నపురెడ్డిపల్లి చుట్టుపక్కల గ్రామాల వారు మూగజీవాలను తీసుకువచ్చి ఆలయం చుట్టూ ప్రదర్శన చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. సోమవారం రాత్రి నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలం ఉన్నది.

-అత్యంత వైభవంగా గోపయ్య తిరుపతమ్మ కళ్యాణం:- శ్రీశ్రీ అంకమ్మ తల్లి తిరుణాళ్ల మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని అర్చకులు సాయి శర్మ సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మంత్రోచ్చారణతో జరిపిస్తూ భక్తులకు కళ్యాణ ప్రాముఖ్యతను వివరించారు.

-పెద్ద ఎత్తున మహా అన్నదానం:- అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తిరునాళ్లకు వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ప్రజల దాహాన్ని తీర్చేవి చలివేంద్రాలు

**-ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి ప్రాణకోటికి ఆహారంతో పాటు మంచినీరు ఎంతో అవసరమని వేసవి నేపథ్యంలో ప్రజల నీటి అవసరాల దృష్ట్యా పాదచారులు, ప్రయాణీకులు, ప్రజల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని ఐటీసీ, సారపాక పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చిన్నారులు మొదలుకుని వృద్ధుల వరకు ఇతర పనుల నిమిత్తం ఎండను సైతంలెక్కచేయకుండా బయటకు వస్తుంటారని, వారికి మంచినీటిని అందించేందుకు పంచాయతీ ఈవో కంది మహేష్ బాధ్యత తీసుకుని ఐటీసీ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు.ప్రజలు ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్ రావు రోటరీ ఇన్ భద్ర సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కోయగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన టేకులపల్లి మండలంలోని కొండంగలబోడు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం. కొండెంగలబోడు గ్రామానికి చెందిన జర్పుల శంకర్ రైతు ఎద్దు ఉదయం ఇంటి దగ్గర నుంచి వెళ్లిందని, పొలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన రైతు భూక్య రమేష్ పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం నాలుగు అడుగులు మాత్రమే ఎత్తు ఉండడంతో ప్రమాదం జరిగిందని రైతు వాపోతున్నాడు. సుమారు రూ 50 వేల విలువగల ఎద్దు మృతి చెందిందని సంబంధిత విద్యుత్ శాఖ వారు నష్టపరిహారం చెల్లించాలని రైతు విజ్ఞప్తి చేశారు.

## వేసవి సెలవులతో ఇంటి బాట పట్టిన విద్యార్థులు

**- జూన్ 11 వరకు వేసవి సెలవులు**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడంతో మంగళవారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్, కు చెందిన విద్యార్థులు ఇంటి బాట పట్టారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు సోమవారం జరిగాయి. అనంతరం మంగళవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.



## నారాయణపురంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- మండలంలోని నారాయణపురం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులతో మంగళవారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే హేమంత్ కుమార్ పతాక ఆవిష్కరణతో ప్రారంభించగా ముఖ్య అతిథి అయిన జిల్లా వ్యవసాయ అధికారి వి బాబురావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ జాతీయ సేవా పథకంలో విద్యార్థులందరూ చక్కగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. వ్యవసాయ విద్యార్థులందరూ గ్రామంలో ఉండేటువంటి సమస్యలు, వాటి పరిష్కారానికి అవలంబించవలసినటువంటి శాస్త్రీయ పద్ధతులపై తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు రైతులతో గ్రామ ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపట్టాలి అన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం ఏప్రిల్ 23 నుండి 29 వరకు 7 రోజులపాటు నారాయణపురం గ్రామంలో జరుగుతుందన్నారు. విద్యార్థులు గ్రామంలోని రోడ్లు, కార్యాలయాలను శుభ్రపరచడం, మొక్కలు నాటటం, వైద్య శిబిరం, పశు వైద్య శిబిరం, భూసార పరీక్షలు, పంటల సాగులో ఉత్తమమైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాలను చేపడతారని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి గ్రామ ప్రజలకు తమ వంతు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి హైబ్రిడ్ సీడ్స్, కార్య నిర్వహణ అధ్యక్షులు ఎం రవి, సహాయ వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ కే గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ ఎం రాంప్రసాద్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పి రెడ్డి ప్రియ, డాక్టర్ రమేష్ లతోపాటు వ్యవసాయ అధికారులు సాయి నారాయణ, చంద్రశేఖర్, నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి సైరా బాను, రైతు సోదరులు, వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత నామినేషన్ కు తరలి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, టిఆర్ఎస్ శ్రేణులు

**- మహబూబాబాద్ ఎంపీగా కవిత గెలుపు తథ్యం**

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై మహబూబాబాద్ పార్లమెంటట్ అభ్యర్థిగా మాలోత్ కవిత మంగళవారం తన నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కవిత నామినేషన్ పత్రాలను ఎన్నికల జిల్లా నోడల్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ఆశీస్సులతో, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదబలంతో రెండవసారి యంపిగా పోటీచేస్తున్నాననీ మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమానికి ఇల్లందు నుండి తరలి వెళ్లిన నాయకులతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు , గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పివి కృష్ణారావు, ప్రచార కార్యదర్శి గిన్నారపు రాజేష్, మైనార్టీ నాయకుడు షేక్ చాంద్ పాషా, యువజన నాయకులు నెమలి నిఖిల్,ఇల్లందు మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పూదూరి లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.



# రామయ్య ఆశీస్సులతో రెండు రాష్ట్రాలకు సేవచేయడం పూర్వజన్మ సుకృతం

**- ఊరచెరువును అభివృద్ధి చేయడం పట్ల ఆనందం**
**- ఊరచెరువు అభివృద్ధికి రూ.30 లక్షల కేటాయింపు**
**- రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి**




బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) - శ్రీసీతారామచంద్రస్వామి పాదాల చెంత నుంచి ఈ రెండు రాష్ట్రాలకు రోటరీ గవర్నర్ గా సేవలందించడం నా పూర్వజన్మ సుకృతమని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ముత్యాలమ్మగుడి వద్ద మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లు నుంచి రోటరీ సేవలో ఉన్నానని, ఈ రోటరీ సేవలో భాగంగా మన ప్రాంతానికి ఇరవెండి డ్రింకింగ్వాటర్ ప్రాజెక్టును రోటరీ ద్వారా చేయించడం జరిగిందన్నారు. ఇరవెండి ప్రాంతం మొత్తం బైగ్రావిటీ వాటర్ అందుబాటులో ఉందన్నారు. అలాగే తన సొంత గ్రామం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంను బాగు చేయాలన్న ఉద్దేశ్యంతో గతంలో రూ.89లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోవడం జరిగిందన్నారు. బ్రష్ స్కూలుకు 2001లో ఫిజియోథెరపీ వాయిస్ తరఫున పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో వందల బోర్లను ఐటీసీ సంజయ్సింగ్ సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. నా సొంత గ్రామంలో ఊరచెరువును ట్యాంక్ బండ రీతిలో అభివృద్ధి చేయాలని ఎంతో మంది గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారని, ఆ అవకాశం నాకు లభించడం భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని తెలిపారు. ఒక హైదరాబాద్ క్లబ్, ఇంటర్నేషనల్ క్లబ్, డిస్ట్రిక్ట్ గవర్నర్ డెసిగ్నేటెడ్ ఫండ్ ద్వారా గ్రామంలో ఊరచెరువు అభివృద్ధికి రూ.30లక్షలు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మే 2వవారం నుంచి పనులను మొదలుపెట్టి జూన్ కంటే ముందుగానే పనులు పూర్తిచేసేలా ఆలోచన చేస్తున్నామన్నారు. చెరువు నిండుగా ఉంటే పంటలు పుష్కలంగా పండుతాయని, ఊరచెరువును ట్యాంక్బండ్గా మార్చి చెరువు చుట్టుపక్కల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే వాకింగ్ కు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ సహకారంతో లైటింగ్ ఏర్పాట్లు, ఐటీసీ సహకారంతో సిట్టింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో బాలికలకు మరుగుదొడ్ల సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని ఆ సమస్యని పరిష్కరించేందుకు అధికారులను సంప్రదించడం జరిగిందని, త్వరలో విద్యాలయాల్లో బాలికలకు మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు, నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటుకు రూపకల్పన చేస్తామన్నారు. అదేవిధంగా ముత్యాలమ్మ గుడి వద్ద ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ఫంక్షన్ హాల్ నిర్మాణం రోటరీ తరఫున చేపడతామని బూసిరెడ్డి తెలిపారు. ఐటీసీ సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సూరెడ్డి చంద్రారెడ్డి, పత్తి వెంకటేశ్వరరెడ్డి, గాదె పెద్దిరెడ్డి, పాలెం రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్టు సెక్యూరిటీ బాధలు వర్ణాతీతం



**- రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) - సింగరేణి కాలరీస్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్షావలి అన్నారు. మంగళవారం 24 గ్రౌండ్లో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమావేశంలో షేక్ యాకోబు షావలి మాట్లాడుతూ సింగరేణి సెక్యూరిటీ గార్డులకు ఫ్రీగా మెడికల్ చేయాలని, శుక్రవారం డ్యూటీ చేస్తే డబల్ మస్టర్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు. గత పాలకులు కార్మికులను విస్మరించారని కాంగ్రెస్ పాలనలో నైనా న్యాయం జరుగుతుందనివారు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎండాకాలం మండిపోతున్న దశలో మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆటో మోటార్ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న ఆధ్వర్యంలో హైదరాబాదులో యాజమాన్యంతో బుధవారం 24 తారీకున సోలార్ కార్మికుల తరఫున చర్చలు ఆర్ఎల్సి చాంబర్లో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పర్మినెంట్ సెక్యూరిటీ రిక్రూట్మెంట్ లేకపోవడం వలన వారి స్థానంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను నియమించుకొని నామమాత్రపు వేతనాలు చెల్లిస్తున్నారని,పర్మనెంట్ సెక్యూరిటీ గార్డులు వారంతపుసెలవు రోజు డ్యూటీ చేస్తే డబల్ మస్టర్ ఇస్తారని అదే కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డులు చేస్తే ఒకటే మస్టారు ఇస్తారని కార్మికుల శ్రమను ఎలా దోచుకుంటుందో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందని ఆయన విమర్శించారు.ఇల్లందులో42 మంది కార్మికులకు టెండర్ పిలిచి 70 మందితో సింగరేణి పని చేయించుకుంటుందన్నారని, ఈ కార్మికులకు 18 నుండి 20 మస్టర్స్ మాత్రమే నెలవారీగా రావడంతో చాలీచాలని జీతాలతో సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు పూట గడవడమే కష్టంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆస్తులు కాపాడుతున్న ఈ సెక్యూరిటీ గార్డులకు కుటుంబాలకు మూడు పూటలా తిండి పెట్టలేకపోతున్నామని యాజమాన్యం బాధ పడటం తప్ప మరి ఏమి లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకి మంచినీటి సౌకర్యం తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందజేయాలన్నారు. సెక్యూరిటీ గార్డులకు నెలవారీగా 26 మస్టర్లు ఇవ్వాలన్నారు. సింగరేణిలో గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారని, కాంగ్రెస్ గవర్నమెంట్ లోనైనా కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. సింగరేణి సెక్యూరిటీ గార్డులకు పీఎంఈ, ఐఎంఈ ఫ్రీగా చేయాలని యాజమాన్యం సర్కులర్ జారీ చేసిందన్నారు. కార్మికుల వద్ద డబ్బులు తీసుకోకుండానే మెడికల్ చేయాలని సింగరేణి అధికారులను అయన కోరారు. ఈ కార్మికుల సమస్యలు పరిష్కరించే వారే కరువయ్యారని,లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న అధికారులు మాత్రం కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.

## శివాలయంలో వైభవంగా చండీ హెూమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హెూమం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మ ముందుగా గణపతి పూజ నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం మూల మంత్రాల పారాయణం చేస్తూ వివిధ రకాల హెూమ ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధలు హెూమగుండంలో వేసి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ప్రతి సోమవారం అన్నదానం, ప్రతి మాసశివరాత్రి రోజు స్వామివారి కళ్యాణం, పౌర్ణమి రోజు చండీ హెూమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయ సిబ్బంది 9959108107 నీ సంప్రదించి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు.

# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు .మంగళవారం పినపాక మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు, తల్లిదండ్రులకు క్షయా వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం నయం కాకపోయినా, చెమటలు పట్టడం, బరువు పెరగకపోవడం, బరువు తగ్గడం, ఆలసట, నీరసం, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మొదటిలోనే గుర్తించడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో పిఎసిఎస్ బేతంపూడి పలువురు డైరెక్టర్లు చేరిక.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలోని పిఎసిఎస్ బేతంపూడి పలువురు డైరెక్టర్లు మహబూబాద్ పార్లమెంటరీ మాజీ ఎంపీ, అభ్యర్థి మాలోత్ కవిత ఆధ్వర్యంలో మంగళవారం చేరినట్లు మండల ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బోడ. బాలు నాయక్ తెలిపారు. డైరెక్టర్లు భూక్య బాలాజీ, బానోత్ .ఇస్తారి, చీమల లక్ష్మీనారాయణ లు చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర్ల. వరప్రసాద్, లక్కినేని శ్యామ్, ఎండి మౌలానా, బర్మావత్. శివ, భూక్య లాలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల నిర్వహణ బాధ్యత హెడ్ మాస్టర్ లదే





**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల నిర్వహణ బాధ్యత హెడ్ మాస్టర్‌లదేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంభందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణపై పూర్తిస్థాయిలో సమయం కేటాయించి, పాఠశాలలో నాణ్యమైన పనులు జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తగు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన పనులను, పాఠశాల స్థాయిలో నిర్వహించుటకు, పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన, పనులన్నింటినీ పారదర్శకంగా పూర్తిచేయాలని, మే 30 నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కమిటీ లలో గల విలేజ్ ఆర్గనైజర్లు పూర్తి స్థాయిలో పాల్గొని పనులు సవ్యంగా జరిగేలా చూడాలని సూచించారు. కమిటీ సభ్యుల సహకారంతో పనులను ప్రారంభించేందుకు తగుచర్యలను తీసుకోవాలని సూచించారు. పాఠశాలలకు వేసవి సెలవులైనప్పటికిని పాఠశాలలో నాణ్యతతో కూడిన పనులు జరిగే విధంగా, ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండి పనులన్నీ పూర్తయ్యే విధంగా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాల లలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను పెంచే విధంగా హెచ్ ఎం లు కృషి చేయాలని సూచించారు. మండల స్థాయిలో ఈ పనులను, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేసి, ఎప్పటికప్పుడు తగు రిపోర్టును జిల్లాకు పంపించవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్యా చందన, జిల్లా విద్యాధికారి ఎంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు సతీష్ కుమార్, సైదులు , ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఏఎవెన్ వోలు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్ పిలు, ఎంఐఎస్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య కామేపల్లి పర్యటన



ఇల్లందు, సూర్య)మేజర్ న్యూస్) – నేడు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కామేపల్లి మండలంలో పర్యటించనున్నారు పర్యటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కెప్టెన్ బంజర గ్రామంలో ఉదయం 8 గంటలకు జర్పుల వీర్య స్వగృహం నందు వారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొంటారు. బర్లగూడెం గ్రామంలో ఆర్ ఆర్ ఆర్ మెమోరియల్, ఎక్సలెంట్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉదయం 9.00 గంటలకు ఎమ్మెల్యే చే ప్రారంభించబడును. అదేవిధంగా పొన్నెకల్లు గ్రామంలో ఎస్సీ సెల్ నాయకులు మాలపోలు చంద్రశేఖర్ సోదరుడి వివాహ వేడుక కార్యక్రమంలో ఉదయం 10.00 గంటలకు పాల్గొంటారు. కావున మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారు. మహిళా నాయకురాలు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నసింహారెడ్డి కోరారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి పూజలు

**– పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుగమునుండే పూజారి బృందావనం రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకం, ఆకు పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అసమానమైన భక్తికి, అనంతమైన శక్తికి ప్రతీక హనుమాన్ జయంతి అని కొత్వాల అన్నారు. ఆంజనేయస్వామిని భక్తితో కొలిస్తే, ఆయన అనుగ్రహంతో శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# సోంపల్లి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్) – మండలంలోని సోంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు విద్యార్థుల చేత వారి తల్లిదండ్రుల పాదాలకు పువ్వులతో పాదపూజను నిర్వహించి అనంతరం పరీక్షల ప్రగతి పత్రములను అందించారు. అనంతరం గురుకుల పాఠశాలలో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులను సన్మానించారు. అనంతరం బాగి వెంకట్రావు విద్యార్థులకు కేకు, స్వీట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మోరంపల్లి బంజర్ రిటైర్డ్ హెడ్మాస్టర్ కేవీ సార్, ఉపాధ్యాయులు సైదులు. రవి .తిరుపతమ్మ. బిక్ష, గాదె నర్సి రెడ్డి ఏఏపిసి చైర్ పర్సన్ అనిత మీడియా ప్రతినిది పండగ వెంకటేశ్వర్లు నస్కూరి లక్ష్మీనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం"



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమి రోజున నిర్వహించే "చండీహెూమం" దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ ఆదేశముల మేరకు మంగళవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించడం జరిగినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హెూమంలో 9 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/ – రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. చండీహెూమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అంద జేశారు. అనంతరం చండీహెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది. ఈ హెూమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మండల, పట్టణ ప్రాంతాల్లో మంచి నీటి సమస్య పరిష్కరించాలి

**– నిమ్మల రాంబాబు**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– మండల, పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని నిమ్మల రాంబాబు అన్నారు. పాల్వంచలోని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... వేసవికాలం ప్రారంభమై రెండు నెలలు అవుతున్న మండలంలో మంచినీటి సమస్య పరిష్కరించలేకపోయారన్నారు. పాల్వంచ పట్టణ, రూరల్ గ్రామాలు బంద్రుగొండ, దంతెలబోర, ఉలవనూరు, రేగులగూడెం, చంద్రాలగూడెం, సత్యనారాయణపురం, పేటచెరువు, పిల్లవాగు, గుడిపాడు, బంగారుజాల, కుంటినాగులగూడెం, ఇంద్రా కాలనీ, ప్రశాంత్‌నగర్, బొల్లోరిగూడెం తదితర ప్రాంతాలలో మంచినీటి ఎద్దడితో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నార న్నారు. మిషన్ భగీరథ ద్వారా వేలకోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నా... ప్రజలందరికీ సరిపడ త్రాగునీరు అందించలేకపోతున్నారని. కోట్ల రూపాయలు నీటి పేర ఖర్చులు చేసినా ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నదని...ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపి. వెంటనే పాల్వంచ పట్టణ మరియు రూరల్ గ్రామాలలో మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పూణెం రమేశ్, ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్షులు కుంజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

